# పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 3 సంచిక: 10 అక్టోబరు 2015 వెల: 20/-

పర్యవేక్షకులు

**మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ**

సంపాదకులు

**ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్**

చందాలు, అభిప్రాయాలు పంపవలసిన చిరునామా

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 80 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుంటున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయి చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

# దోపిణ


ఆధ్యాత్మికం:

ఖుర్‌ఆన్ సందేశం 5

క్షమాగుణం 7

ముహర్రమ్ముల్ హరామ్ 9

ముహర్రమ్ మాసంలో వింత సంతాపం 12

హజ్రత్ హుస్సేన్ – వారి స్ఫూర్తిదాయక గాథ 14

బాల్యం ఎంతో కీలకం 15

సామాజికం:

సంపాదకీయం 16

నిజం చెప్పాలంటే నీతి ఉండాలి

మంచి చేయాలంటే మనసుండాలి 19

సమీక్ష:

ఇదిగోండి జవాబు 26

బుర్ఖా ఇందుకేనా? 33

ఆరోగ్యం:

బాదం–భరోసా 37

దగ్గును పోగొట్టడం ఎలా? 38

చరితార్థులు:

“మీర్ ఖాసిం అలీ ఖాన్” (1777)) 39

సార్వజనీన వార్తలు:

అంతర్జాతీయం 40

జాతీయం 41

సందేహాలు–సమాధానాలు 42

بسم الله الرحمن الرحيم

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

أَرَأَيْتَ الَّذِي يُكَذِّبُ بِالدِّينِ అరఅయ్ తల్లజీ యుకజ్జిబు బిద్దీన్

పరలోక తీర్పును ధిక్కరించే వాడ్ని నీవు గమనించావా?

فَذَلِكَ الَّذِي يَدُعُّ الْيَتِيمَ ఫజాలికల్లజీ యదుఉ్–ఉల్ యతీమ్

అతడే అనాథలను కసరి కొట్టేవాడు.[1]

وَلَا يَحُضُّ عَلَى طَعَامِ الْمِسْكِينِ వలాయహుజ్జు అలా తఆమిల్ మిస్కీన్

పేదల అన్నదానం కోసం (ఇతరుల్ని) ప్రోత్సహించనివాడు.

فَوَيْلٌ لِلْمُصَلِّينَ ఫ వైలుల్ లిల్ ముసల్లీన్

الَّذِينَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُونَ అల్లజీహమ్ అన్ సలాతిహిమ్ సాహూన్

ప్రార్థన పట్ల అశ్రద్ధ, ఏమరపాటులు వహించేవారికి వినాశనం (రాఇపెట్టి) ఉంది.[2]

الَّذِينَ هُمْ يُرَاءُونَ అల్లజీనహుమ్ యురాఊన

వారు ప్రతీపని లోకుల మెప్పుకోసం ప్రదర్శనాబుద్ధితో చేస్తుంటారు.

وَيَمْنَعُونَ الْمَاعُونَ వ యమ్‌నూనల్ మాఊన్

(మితిమీరిన పిసినారితనంతో) వాడుకునే సాధారణ వస్తువుల్ని సైతం ఇతరులకు ఇవ్వడానికి నిరాకరిస్తారు.[3]

1. ఈ విషయంలో కరుడుగట్టిన సత్యతిరస్కారి అయిన అబూజహల్‌కు సంబంధించిన ఉదంతం ఒకటి ఉంది. అతని సంరక్షణలో ఒక అనాథ బాలుడు ఉండేవాడు. ఆ బాలుడు ఒక రోజు వంటి మీద దుస్తులు కూడా లేని దుస్థితిలో అతని దగ్గరకు వచ్చి తన తండ్రి ఆస్తిలో కొంత

తనకివ్వమని ప్రాధేయపడ్డాడు. కాని ఆ దుర్మార్గుడు పిల్లవాడి వైపు కన్నెత్తి కూడా చూడలేదు. పిల్లవాడు చాలాసేపు నిలబడి చివరికి నిరాశచెంది అక్కడ్నుంచి వెనుతిరిగాడు. అప్పుడు కొందరు అవిశ్వాసులు "నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ దగ్గరికి వెళ్ళి ఫిర్యాదు చెయ్యి. అతను సిఫారసుచేసి అబూజహల్ నుంచి నీ ధనం ఇప్పిస్తాడు" అని ఆ బాలుడితో చెప్పారు.

అబూజహల్‌తో దైవప్రవక్తకున్న సంబంధం ఏమిటో, వారు ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో ఆ పిల్లవాడికి తెలియదు. అంచేత అతను నేరుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ దగ్గరికి వెళ్ళి తన బాధ చెప్పుకొని సహాయం చేయమని అర్థించాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అప్పటికప్పుడు లేచి అతడ్ని వెంటబెట్టుకొని అబూజహల్ ఇంటికి వెళ్ళారు. అతనితో ఈ బాలుడికి రావలసిన హక్కును ఇచ్చేయమని అన్నారు. అంతే, అబూజహల్ కిక్కురుమనకుండా లోపలికెళ్ళి ఆ బాలుడి పైకం తెచ్చి అతనికిచ్చేశాడు.

ఏదో ఘర్షణ జరుగుతుందనుకున్న అవిశ్వాసులు ఆశ్చర్యపోయారు. వారు అబూజహల్‌ని ఎత్తిపొడుస్తూ "చివరికి నువ్వూ నీ ధర్మాన్ని వదిలిపెట్టావన్న మాట!" అని అన్నారు. దానికి అబూజహల్ ఇలా అన్నాడు: "దైవసాక్షి ! నేను నా ధర్మం వదిలిపెట్టలేదు. కాఅని ముహమ్మద్‌ని చూడగానే ఆయన కుడి ఎడమల వైపు రెండు భయంకరమైన ఆయుధాలు ఉన్నట్లు, నేనతని అభిమతానికి వ్యతిరేకంగా ఏమాత్రం ప్రవర్తించినా అవి నా దేహంలో దిగబడిపోతాయన్నట్లు అనిపించింది."

2. ఇక్కడ కపటవిశ్వాసులకు సంబంధించిన రెండు దుర్లక్షణాలు ఎత్తి చూపడం జరిగింది. ఖుర్‌ఆన్‌లోనే మరో రెండుచోట్ల ఇలా ఉంది: "వారు నమాజు చేయడానికి నిల్చుంటే బద్ధకిస్తూ లోకుల మెప్పు కోసం నిలబడతారు. పైగా దేవుడ్ని చాలా తక్కువగా స్మరిస్తారు. (4: 142) "వారు నమాజు చేయడానికి బయలుదేరితే వళ్ళు విరుచుకుంటూ బద్ధకంతో లేస్తారు. దైవమార్గంలో ధనం ఖర్చుపెట్టవలసివస్తే ఏడ్పుగొట్టు ముఖంతో అయిష్టంగా ఖర్చుపెడతారు. (9: 54)

నమాజులో అశ్రద్ధ, ఏమరపాటులంటే నిర్ణీత వేళ దాటిన తరువాత చేయడం. అయితే నమాజు చేస్తున్నప్పుడు మనసులో ఏవేవో ఆలోచనలు వస్తాయి. మరి ఇది కూడా నమాజు పట్ల అశ్రద్ధే కదా అంటారు కొందరు. మానవ బలహీనత కారణంగా ఇలాంటి ఆలోచనలు సహజం. కాని నిజమైన విశ్వాసి తన దృష్టి వేరే ఆలోచనల వైపు మళ్ళిందని గ్రహించగానే తిరిగి నమాజుపై దృష్టి సారించడానికి ప్రయత్నిస్తాడు. లోకుల మెప్పు కోసం నమాజు చేసేవారు నమాజుపై మనస్సు కేంద్రీకరించరు. ఈ సూక్తుల్లో పేర్కొనబడ్డ అశ్రద్ధ, ఏమరుపాటులు ఇలాంటి వ్యక్తులకే వర్తిస్తాయి.

3. ఇరుగుపొరుగు వాళ్ళు తాత్కాలికంగా వాడుకోవడానికి అడిగే చిన్న చిన్న వస్తువులని కూడా ఇవ్వడానికి నిరాకరించడమంటే అది పిసినారితనానికి పరాకాష్ఠ అన్నమాట. ఆ మాత్రం త్యాగభావం కూడా లేనివాడ్ని దేవుడు ఎన్నటికీ ప్రేమించడు.

మా ఫేస్ బుక్ పేజ్ నుండి మా ప్రచురణలన్నిటినీ ఉచితంగా డౌన్లోడ్ చేసుకోగలరు.

హదీసు సందేశం

# క్షమా గుణం

*దౌర్జన్యపరుడిపై ప్రతీకారం తీర్చుకోక పోవడం, దోషిని క్షమించివేయడం, కారుణ్య హృదయపు సుగుణాలలో ఒక సుగుణం. దైవ ప్రవక్త కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన అనుచర సముదాయానికి ఈ విషయమై ప్రత్యేక తర్ఫీదునిచ్చేవారు.*

*హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్‌హు గారి ఓ హదీసులో కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారూ ఈ విధంగా సెలవిచ్చినట్లు ఉల్లేఖించబడింది: "నాకు నా ప్రభువు ప్రత్యేకించి తొమ్మిది విషయాలను ఆదేశించాడు. అందులో ఒకటి, "ఎవరైనా నాపై దౌర్జన్యం చేస్తే నేను వారిని క్షమించాలి." ఈ విషయానికి సంబంధించి ఈ సంచికలో మరికొన్ని హదీసులను పేర్కొనడం జరుగుతుంది.*

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు గారి ఉల్లేఖనం ఇలా ఉంది:

ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సమక్షంలోనే, హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు గారిని తిట్టనారంభించాడు. (ఆ వ్యక్తి తనను అంత తీవ్ర పదజాలంతో తిడుతున్నప్పటికీ, హజ్రత్ అబూబక్ర్ రజియల్లాహు అన్‌హు సహనం వహించి మౌనంగా ఉండడం పట్ల) ప్రవక్త మహనీయులు ఆశ్చర్య పడడంతోపాటు మందహాసం కూడా చేస్తూ ఉన్నారు. ఆ వ్యక్తి మరింత రెచ్చిపోయి తిట్ల తీవ్రతను బాగా పెంచేశాడు. అప్పుడు హజ్రత్ అబూబక్ర్ రజియల్లాహు అన్‌హు ఓర్పును కోల్పోయి ఆ వ్యక్తి పదాలనే కొన్నిటిని ఆ వ్యక్తికే అప్పగించారు. మరికొన్ని తిట్లకు సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూబక్ర్ రజియల్లాహు అన్‌హు గారి ఈ ప్రవర్తనకు ప్రవక్త మహనీయులు కొంత అసంతృప్తి చెంది అక్కడి నుండి వెళ్ళిపోయారు. (హజ్రత్ అబూబక్ర్, తన ఈ ప్రవర్తనకు సిగ్గుపడుతూ సంజాయిషీ చెప్పుకునే ఉద్దేశంతోనూ, ప్రవక్త వారి అసంతృప్తికి కారణం ఏమిటో తెలుసుకునేందుకు ఆయన వెనకే వెళ్లారు.) వారు ఆయన దగ్గరకు వెళ్ళి, దైవప్రవక్తా ! అతడు నన్ను తిడుతున్నప్పుడు మీరు అక్కడే ఉన్నారు, కాని నేను తిరిగి సమాధానం చెబుతున్నప్పుడు మాత్రం మీరు అయిష్టంగా అక్కడినుండి వెళ్ళిపోయారు? కారణమేమిటి?" అని అడిగారు.

అప్పుడు ప్రవక్త మహనీయులు, నువ్వు సహనం వహించి మౌనంగా ఉన్నంత వరకు నీ వెంట ఒక దైవ దూత ఉండి, నీ తరఫున అతనికి జవాబిస్తున్నాడు. కాని నీవు ఆ తిట్లకు సమాధానం చెప్పడం ఆరంభించగానే ఆ దూత వెళ్ళిపోయాడు. ఆ స్థానంలోనికి షైతాన్ ప్రవేశించాడు. (ఎందుకంటే ఇక జగడాన్ని ఉధృతం చేయగలనన్న నమ్మకం అతనికి కలిగింది.)" అని సెలవిచ్చారు. తరువాత ఆయనిలా సెలవిచ్చారు: "అబూబక్ర్ ! మూడు విషయాలు గుర్తుంచుకో. మొదటి విషయం ఏమిటంటే, ఏ దాసుడైతే పీడనకు, దౌర్జన్యానికి గురైనప్పుడు అతను కేవలం దైవం కోసమే ఆ

దౌర్జన్యపరుణ్ణి క్షమిస్తాడో, అతని పట్ల ప్రతీకారం తీర్చుకోడో అలాంటి వ్యక్తికి దానికి బదులుగా అల్లాహ్ సంపూర్ణ సహాయం అందిస్తాడు. (ఇహ వర లోకాలలో అతనికి గౌరవం ప్రసాదిస్తాడు.)

రెండవ విషయం ఏమిటంటే, ఎవరైతే రక్త సంబంధంగల బంధువులతో సత్సంబంధాలు ఏర్పర్చుకునే ఉద్దేశంతో వారిని ఆదుకునే ద్వారాలు తెరుస్తాడో ఆ వ్యక్తికి దానికి బదులుగా దైవం మరింత అధికంగా ప్రసాదిస్తాడు.

మూడవ విషయం ఏమిటంటే, ఎవరైతే సంపదను ఎక్కువగా కూడబెట్టుకోడానికి యాచన మార్గాన్ని అవలంభిస్తాడో అలాంటివాని సంపదను దైవం హరించి వేస్తాడు. (అహ్మద్)

## సంగ్రహణ:

న్యాయబద్ధంగా ప్రతీకారం తీర్చుకోవడం ధర్మసమ్మతమే అయినప్పటికీ, శత్రువుపై ప్రతీకారం తీర్చుకోగల శక్తి కూడా ఉన్నప్పటికీ, కేవలం దైవం కోసం, దైవ ప్రసన్నత కోసం క్షమించివేయడం ఎంతో విశిష్టమైన, మహోన్నత కార్యం.

హజ్రత్ అబూబక్ర్ గారు దైవప్రవక్తకు చాలా సన్నిహితులు, ముఖ్యులు కాబట్టి అలాంటి సన్నిహిత వ్యక్తి అంత స్వల్ప స్థాయిలో స్పందించినా ఆయన సహించలేకపోయారు. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడా ఈ విధంగా సెలవీయబడింది:

చెడుకు ప్రతిక్రియ అదేరకమైన చెడు. కాని ఎవడైనా క్షమించి, రాజీపడితే దానికి ప్రతిఫలం ప్రసాదించడం అల్లాహ్ బాధ్యత.

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు:

"ఓ అల్లాహ్ ! మీ దాసుల్లో అందరికంటే ఎక్కువగా మీ సన్నిధిలో గౌరవం కలవారెవరు?" అని మూసా ఇబ్నె ఇమ్రాన్ (అలైహిస్సలామ్) అల్లాహ్ తఆలా ను అడిగారు.

అప్పుడు అల్లాహ్: "దోషిపై ప్రతీకారం తీర్చుకొనే శక్తి ఉండి కూడా క్షమించేవారు" అని సెలవిచ్చారు. (బైహఖీ)

## సంగ్రహణ:

ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవడం అవసరం. దోషిని, దౌర్జన్యపరుణ్ని క్షమించడంలో ఉన్న ప్రత్యేకత, వైశిష్ట్య సంబంధం వ్యక్తుల వ్యక్తిగత మరియు స్వీయ విషయాలకు సంబంధించిందే. కాని, ఏ దోషాలు, పాపాలైతే దైవానికి సంబంధించినవో, దైవం వాటికి తగిన శిక్షలను నిర్ణయం చేశాడు. ఈ శిక్షలను క్షమించే అధికారం ఎవరికీ లేదు.

స్వయంగా కారుణ్యస్వరూపులైన ప్రవక్త మహనీయులు సైతం తనపై ఎవరు ఎలాంటి దౌర్జన్యాలు జరిపినా క్షమించివదిలేసేవారు. కాని దైవాజ్ఞలను ఉల్లంఘించేవారిని మాత్రం దైవాదేశాల మేరకు తప్పకుండా శిక్షించేవారు. సహీ బుఖారీ, సహీ ముస్లిం గ్రంథాలలో హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్హా గారి ఉల్లేఖనం ఇలా ఉంది:

"తమ వ్యక్తిగత వ్యవహారంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎవరినీ శిక్షించేవారు కాదు. కాని ఎవరైనా దైవాదేశాలను ఉల్లంఘిస్తే మాత్రం దైవాదేశాల కారణంగా వారిని శిక్షించేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం

**ఆధ్యాత్మికం:**

ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సన్నిధిలో హాజరై, "దైవ ప్రవక్తా ! నేను నా సేవకుని తప్పును ఎన్నిసార్లవరకు క్షమించవచ్చు?" అని ప్రశ్నించారు.

ప్రవక్త మహనీయులు వారి ప్రశ్నకు ఏమీ సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు. దీంతో ఆ వ్యక్తి మళ్ళీ "దైవప్రవక్తా నేను నా వద్ద పనిచేసే సేవకుని పొరపాట్లను ఎన్నిసార్లు క్షమించాలి?" అని ప్రశించాడు.

అప్పుడు ప్రవక్త మహనీయులు "రోజుకు 70 సార్లు" అని సెలవిచ్చారు. (తిర్మిజీ)

**సారాంశం:**

ప్రశ్నించిన వ్యక్తి ఉద్దేశం ఏమిటంటే, తన దగ్గర పనిచేసే సేవకుడు/గుమస్తా/ నౌకరు మాటిమాటికీ తప్పులు చేస్తుంటే, ఎంతవరకని, ఎన్నిసార్లని తాను క్షమించాలి? ఆ క్షమించిన తరువాత ఎంతవరకు అతడ్ని శిక్షించాలి? అన్న విషయాన్ని ప్రవక్త మహనీయుల ద్వారా తెలుసుకోవడం.

దానికి ప్రవక్త మహనీయులు "నీ సేవకుడు రోజుకు 70 సార్లు తప్పులు చేసినా నువ్వు అతడ్ని క్షమిస్తూనే ఉండు" అని సెలవిచ్చారు.

అంటే, తప్పుల్ని క్షమించడానికి ఓ హద్దు అనేది నిర్ణయించడం కాదు ప్రవక్తగారి ఉద్దేశం. అది హృదయంలో జాలి కరుణలు కలిగిన మనిషి లక్షణం. ఒకవేళ తప్పులు చేసేవాడు రోజుకు 70 సార్లు తప్పు చేసినా జాలిగుండె కల విశ్వాసి అతడ్ని క్షమిస్తూనే ఉంటాడని దాని భావం.

ఇంతకు ముందు కూడా అనేక సార్లు వివరించినట్లు 70 అనే సంఖ్యపదం లెక్క కోసమని చెప్పింది కాదు. విషయ ప్రాముఖ్యాన్ని అవగతవరచడానికి ''అత్యాధికంగా'' "అమితంగా" అన్న అర్థంలోనే వాడబడింది.

# ముహర్రముల్ హరామ్

"ముహర్రముల్ హరామ్" ఇస్లామీయ క్యాలండర్ ప్రకారం మొదటి మాసం. ప్రతి సంవత్సరం ఈ మాసం వచ్చినప్పుడు ప్రవక్త జీవితంలోని అతి ముఖ్యమైన ఘట్టం గుర్తుకు వస్తుంది. అదే 'హిజ్రత్' (మక్కా నుండి మదీనాకు వలసపోవుట). హిజ్రత్ తరువాతనే ఇస్లాం ధర్మం బల పడింది. ఇతర ప్రాంతాలకు అతి వేగంగా పాకింది. ఇస్లాం దర్మాన్ని కాపాడుకొనుటకు స్వదేశాన్ని వీడిపోయే సందర్భం వచ్చినా నేను సిద్ధం అన్న విషయాన్ని గుర్తు చేస్తుంది ప్రతి సంవత్సరం ఈ ముహర్రం మాసం.

ఇస్లామీయ పన్నెండు మాసాల్లో నాలుగు మాసాలు చాలా గౌరవనీయమైనవి. (ఖుర్ఆన్ 9:36). అందులో ఒకటి ఇది కూడాను. ప్రవక్త సల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారుః

''పన్నెండు నెలలది ఒక సంవత్సరం. అందులో నాలుగు నెలలు గౌరవనీయమైనవి. మూడు క్రమంగా ఉన్నాయిబీ జుల్ ఖాద, జుల్ హిజ్జ, ముహర్రమ్. నాల్గవదిబీ జుమాద మరియు షఅబాన్ మధ్యలోని రజబ్". (బుఖారి 3197).

పై ఆయతు మరియు హదీసు ద్వారా తెలిసిందేమిటంటే ఈ పవిత్ర మాసములో ముస్లిములు ఇతర మాసాలకంటే ఎక్కువగా పాపాలకు దూరంగా ఉండాలి. ఇస్లాం వ్యాప్తికై, దాని ప్రాభల్యానికై నిరంతరం కృషి చేయాలి. సమాజంలో అన్ని రకాల చెడుల రూపు మాపడానికి ప్రయత్నం చేయాలి. ఎల్లవేలల్లో

అల్లాహ్ భయభీతి (తఖ్వా) పాటించాలి. అప్పుడే అల్లాహ్ మనతో ఉండి మన ప్రతి కార్యానికి సహాయపడతాడు.

ఈ పవిత్ర మాసము ఘనత గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారుః "రమజాను మాసంలోని విధి ఉపవాసాల తరువాత ఉత్తమమైన ఉపవాసాలు అల్లాహ్ మాసము ముహర్రమ్ యొక్క ఉపవాసాలు". (ముస్లిం 1163). స్వయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాసంలో ఉపవాసం పాటించేవారు. తమ సహచరులకు దీని గురించి ప్రోత్సహించేవారు. రుబయ్యిఅ బిన్తె ముఅవ్విజ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త కాలంలో సహచరులు వారి పిల్లవాళ్ళు కూడా ఈ మాసంలో ఉపవాసాలుండేవారు. (బుఖారి 1960, ముస్లిం 1136). రమజాను ఉపవాసాలు విధికాక ముందు ఆషూర (ముహర్రం పదవ తేది) ఉపవాసం విధిగా ఉండింది. మరియు అదే రోజు కాబాపై క్రొత్త వస్త్రం వేయబడేది. (బుఖారి 1592). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీన నగరానికి వలస వచ్చిన తరువాత యూదులు కూడా ఆషూరా రోజు ఉపవాసం పాటించడాన్ని చూసి, వారిని అడిగితే వారు చెప్పారుః 'ఈ రోజు సుదినం. ఈ దినమే అల్లాహ్ ఇస్రాయీల్ సంతతిని వారి శత్రువుల బారి నుండి విముక్తి కలిగించాడు. అందుకు హజ్రత్ మూసా అలైహిస్సలాం ఈ రోజు ఉపవాసం పాటించారు'. అప్పుడు ప్రవక్త ఇలా ప్రవచించారుః "మూసా అనుకరణ హక్కు మాకు మీ కంటే ఎక్కువ ఉంది". ఆ తరువాత ప్రవక్త ఉపవాసం పాటించారు, తమ సహచరులకు దీని ఆదేశమిచ్చారు. (బుఖారి 2004).

ఆషూరా రోజు ఉపవాసం ఘనతలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారుః "ఆషూరా రోజు ఉపవాసం గురించి అడిగినప్పుడు చెప్పారుః "అందువల్ల గత ఒక సంవత్సరపు పాపాలు మన్నించబడతాయి". (ముస్లిం 1162).

అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆషూరతో పాటు తొమ్మిదవ తేదిన ఉపవాసం పాటిస్తానని ఉద్దేశించారు. అంటే 9, 10 రెండు రోజులు. (ముస్లిం 1134). అయితే 10, 11 రెండు రోజులు లేదా 9,10,11 మూడు రోజులు కూడా ఉపవాసముండవచ్చని కొందరు పండితులు చెప్పారు. దానికి సంబంధించిన ఆధారాలు బలహీనంగా ఉన్నాయి. ఇవి ముహర్రం మాసములోని ధర్మాలు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో రుజువు కాని, ధర్మంగా భావిస్తూ చేస్తున్న పనులను విడనాడాలి. ఉదాహరణకుః పీరీల పండుగలు. ఈ పండుగలు చేయాలని మనకు ఖుర్ఆనులో గాని లేదా ప్రవక్త గారి హదీసుల్లో గాని ఏదైనా ఆధారం గలదా? కనీసం హజ్రత్ హుసైన్ రజియల్లాహు అన్హు ఇలా చేయాలని ఏదైనా ఆదేశం ఇచ్చారా? మరి కొందరు ఈ పవిత్ర మాసాన్ని అపశకునంగా భావిస్తారు. అంటే వివాహము వంటి ఏదైనా శుభకార్యం ఇందులో చేయరాదని భావిస్తారు. దీనికి ఏ ఆధారమూ మన ఇస్లామ్ ధర్మంలో లేదు. ఇవి ప్రజల మూఢనమ్మకాలు మాత్రమే. ఇంకొందరు నల్లటి దుస్తులు ధరించి శోక వ్రతం అని పాటిస్తారు. దీనికి కూడా ఇస్లాంలో ఏ మాత్రం అనుమతి లేదు. మరి కొందరు ఈ మాసంలో ఇమాం హుసైన్ రజియల్లాహు అన్హు పేరున

మ్రొక్కుబడులు చేస్తారు. మ్రొక్కుబడి 'ఇబాదత్' (ఆరాధన), ఇది అల్లాహ్ తప్ప ఇతరులకు చేయుట ఎంతమాత్రం యోగ్యం కాదు.

అల్లాహ్ మనందరిని ఇస్లాంపై స్థిరంగా ఉంచుగాకా! దురాచారాల నుండి దూరముంచి, ప్రవక్త సాంప్ర దాయాలను అనుసరించే భాగ్యం నొసంగుగాకా! ఆమీన్

## ఆషూరా రోజు ఉపవాసం యొక్క విశిష్టత

ఆషూరా రోజు (ముహర్రం నెల 10 తేదీ) ఉపవాసం గురించి అడిగిన ప్రశ్నకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారని అబూ ఖతాదహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించినారు :

"ఆయన ఆషూరా రోజు ఉపవాసానికి ప్రతిఫలంగా క్రిత సంవత్సరపు పాపాలు (చిన్న పాపాలు) మన్నిస్తాడని నేను అల్లాహ్ నుండి ఆశిస్తున్నాను."

## ఆషూరా దినమున ఉపవాసం పాటించే పద్ధతి :

(1) ఆషూరాఅ రోజు (ముహర్రం 10 వ తేదీ) ఉపవాసంతో పాటు, దాని ముందు రోజున లేదా దాని తరువాత రోజున కూడా ఉపవాసం ఉండటం.

(2) కేవలం ఆషూరాఅ రోజున (ముహర్రం 10 వ తేదీన) మాత్రమే ఉపవాసం ఉండటం.

గమనిక : రెండు రోజులు ఉపవాసం ఉండటం ఉత్తమం. అలాగే కేవలం ఆషూరా రోజున మాత్రమే ఉపవాసం ఉండటం కూడా ధర్మసమ్మతమే. అందులో ఎలాంటి తప్పు లేదు. షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉసైమిన్ (రహిమహుల్లాహ్) మరియు ఇతర ధార్మిక విద్వాంసుల ఫత్వా యే దీనికి ఆధారం.

గమనిక: ఒక దినపు ఉపవాసానికి బదులుగా మొత్తం ఒక సంవత్సరపు పాపాలన్నీ క్షమించి వేయడమనేది అల్లాహ్ మనపై చూపుతున్న అనంతమైన కరుణకు మరియు అనుగ్రహానికి ఒక చిన్న మచ్చు తునక మాత్రమే. నిశ్చయంగా అల్లాహ్ సాటిలేని అనుగ్రహం కలవాడు.

సోదరులారా! ఈ అనుగ్రహాన్ని చేజిక్కించుకోవటానికి సిద్ధపడండి. తమ నూతన సంవత్సరాన్ని అల్లాహ్‌కు విధేయత చూపటంలో, దానధర్మాలు చేయటంలో మరియు పుణ్యాలు సంపాదించటంలో పోటీపడుతూ ప్రారంభించండి. పుణ్యాలు, మంచిపనులు తప్పకుండా పాపాలను, చెడుపనులను చేరిపివేస్తాయి.

(ఈ విషయాలు షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉసైమిన్ రహిమహుల్లాహ్ మరియు షేఖ్ సాలెహ్ అల్‌ఫౌజాన్ హాఫిజహుల్లాహ్ యొక్క ఫత్వాల నుండి తీసుకోబడినవి.)

**అక్టోబర్ 15 ఇంషాల్లాహ్ ముహర్రం నెల ఆరంభము కానున్నది. అంటే అక్టోబర్ 25న ఆషురా. కావున 24-25 లేదా 25-26 న ఉపవాసము పాటించాలి.**

# ముహర్రమ్ మాసంలో ఇలాంటి సంతాపమా

ముహర్రమ్ నెలలో కొంతమంది దుస్తులు చించుకుంటూ, రొమ్ములు బాదుకుంటూ, కత్తులతో పొడుచుకుంటూ వికృత పద్ధతిలో సంతాపం పాటిస్తారు. ఇది నిషిద్ధం. ఇలాంటి వికృత పోకడల గురించి దైవ ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు.

"అజ్ఞానకాలపు చేష్టలలో నాలుగు చేష్టలు నా ఉమ్మత్ (అనుచర సమాజం)లో ఉంటాయి. వాటిని వదలటానికి కొంత మంది సిద్ధమవరు. జాతి (దురభిమానం) కారణంగా అహంభావం ప్రదర్శించటం, వేరొకరి వంశాన్ని గురించి చులకనగా మాట్లాడటం, నక్షత్రాల ద్వారా జాతకాలు తెలుసుకోవటం, (లేదా నక్షత్రాల ద్వారా వర్షాన్ని కోరటం), అసహ్యకరంగా రోదించి సంతాపం తెలుపటం".

దైవ ప్రవక్త సలల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇంకా ఇలా సెలవిచ్చారు: "పెడబొబ్బలతో సంతాపం తెలిపే స్త్రీ గనక మరణించక ముందే పశ్చాత్తాపం చెందకపోతే, ప్రళయ దినాన లేపబడినప్పుడు ఆమె ఒంటిపై తారు చొక్కా ఉంటుంది. వ్యాధికి సంబంధించిన దుస్తులు ఆమె శరీరానికి ఆచ్ఛాదనగా ఉంటాయి". (ముస్లిం)

పై హదీసు ద్వారా అవగతమయ్యే దేమిటంటే పెడబొబ్బలు పెట్టడం, రొమ్ములు బాదుకోవటం అజ్ఞానకాలపు చేష్టల్లో ఒకటి. దీనికి ఇస్లాంతో ఎలాంటి సంబంధం లేదు. ఇలాంటి చేష్టలకు పాల్పడేవారితో తనకెలాంటి సంబంధం లేదని చెబుతూ మహా ప్రవక్త (స) ఇలా అన్నారు:

"ముఖంపై అదే పనిగా లెంపలేసుకునేవాడు, చొక్కా చించుకుని రోదించేవాడు, అజ్ఞానకాలంలో మాదిరిగా పిచ్చిగా అరుస్తూ ఉండేవాడు, కష్టకాలంలో చావు కోసం కేకలు వేసేవాడు మావాడు కాడు". (సహీహ్ బుఖారీ)

ప్రియమైన పాఠకులారా!

ముహర్రమ్ నెలలో మనవారిలో చాలా మంది మహా ప్రవక్త (స) ముద్దుల మనవడైన హజ్రత్ హుసైన్ (రజి) గారి అమరగతికి సంతాప సూచకంగా 'మాతం' చేస్తుంటారు. హజ్రత్ హుసైన్ (రజి) గారి అమరగతిని తలచుకొని దుఃఖంతో విలపించని వారెవరుంటారు చెప్పండి? నిజానికి ప్రతి ముస్లిం ఈ విషాదకర సంఘటనపై బాధతో కృంగిపోతాడు. అయితే కష్టకాలంలో సదా ఓర్పుతో వ్యవహరించినట్లే హజ్రత్ ఇమాం హుసైన్ (రజి) వీర మరణం విషయంలో కూడా నిగ్రహంతో వ్యవహరించాలి. ఏ విలువల, ఆదర్శాల కోసం ఆ వీర పురుషుడు పోరాడారో వాటిని మనమూ పునరుద్ధరించేందుకు ప్రయత్నించాలి. అవేవీ చేయకుండా ఆవేశంతో ఊగిపోవటం, రొమ్ములు బాదుకుని మాతం చేయటం, కత్తులతో పొడుచుకుని రక్తం చిందిచటం సభ్యతా కాదు, సత్సంప్రదాయమూ కాదు. "సహనం వహించేవారికి అల్లాహ్ లెక్కలేనంత పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు". (జుమర్: 10)

హజ్రత్ హుసైన్ (రజి) గొప్ప సహాబీ అన్నది నిర్వివాదాంశం. ఆయన గొప్పతనం గురించి అర్థం చేసుకోవడానికి ఆయన మహా ప్రవక్త (స) గారి ముద్దుల మనవడు అన్న విషయం ఒక్కటి చాలు. తన మనవళ్ళయిన హసన్, హుసైన్ (రజి) లను ప్రవక్త (స) అమితమైన అవ్యాజానురాగాలతో చూసుకునేవారు. ఒక ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త (స) ఒకసారి తన మనవళ్ళిద్దరినీ హృదయానికి హత్తుకుని "ఓ అల్లాహ్! నేను వీరిద్దరిని ప్రేమిస్తున్నాను. కనుక నీవు కూడా వీళ్ళని ప్రేమించు" అని ప్రార్థించారు. (అహ్మద్)

హజ్రత్ అబూ హురైరా (రజి) ఇలా తెలిపారు: ఒక రోజు దైవప్రవక్త (స) మా ఇంటికి వచ్చారు. ఆ సమయంలో హసన్ హుసైన్‌లిద్దరూ ఆయన (స) వెంటనే ఉన్నారు. ఒక భుజంపై హసన్, మరో భుజంపై హుసైన్ కూర్చొని ఉన్నారు. ప్రవక్త (స) ఒకసారి ఒక మనవణి?, మరోసారి రెండో మనవణి? ముద్దు పెట్టుకుంటున్నారు. ఈ వైనాన్ని గమనించిన ఒక శిష్యుడు, "ఓ దైవ ప్రవక్తా ! తమరు వీళ్ళని ఇంతగా ప్రేమిస్తున్నారా?" అని అడగనే అడిగేశాడు. మహాప్రవక్త (స) ఈ మాటకు సమాధానమిస్తూ "ఎవడైతే వీళ్ళని ప్రేమించాడో అతను నన్ను ప్రేమించాడు. ఎవడైతే వీళ్ళని ద్వేషించాడో అతను నన్ను ద్వేషించాడు" అన్నారు. (అహ్మద్)

ఈ విధంగా చెప్పుకుంటూపోతే ప్రవక్త మనుమల గొప్పతనాన్ని సూచించే హదీసులు ఇంకా ఎన్నో వస్తాయి. ఈ హదీసుల దృష్ట్యా మనమంతా హసనైన్ (హజ్రత్ హసన్ మరియు హజ్రత్ హుసైన్ రజియల్లాహు అన్‌హుమా) లను హృదయపూర్వకంగా ఆదరించాలి. హజ్రత్ హుసైన్ (ర) అమరగతి చరిత్రలో అత్యంత విషాదకరమ్మెన సంఘటనే. కాని ఏటేటా ముహర్రమ్ నెలలో ఆ సంఘటనను తలుచుకుని చేసే పనులు మాత్రం ధర్మసమ్మతం కావు. స్వయంగా మన ప్రవక్త (స) అలాంటి చేష్టలను అధర్మంగా ఖరారు చేశారు.

అందుకే హజ్రత్ హుసైన్ (ర) గారి వీర మరణాన్ని దేవుని విధివ్రాతగా భావించాలి. ఈయన తండ్రి హజ్రత్ అలీ (ర) గారి వీర మరణం కూడా విధి వ్రాత ప్రకారమే జరిగింది. హిజ్రీ శకం 40వ సంవత్సరం రమజాను నెల 17వ తేదీ ఉదయం ఫజ్ర్ నమాజు కోసం వెళుతూ దైవ మార్గంలో అమరగతి నొందారు అమీరుల్ మోమినీన్ హజ్రత్ అలీ (ర). అంతకు మునుపు తృతీయ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ (ర) దుర్మార్గుల చేతుల్లో అమానుషంగా వధించబడ్డారు. హిజ్రీ శకం 36వ ఏట జిల్‌హిజ్జా నెల తష్రీఖ్ దినాలలో ఈ విషాదకర సంఘటన జరిగింది. అంతకు ముందు ద్వితీయ ఖలీఫా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (ర) కూడా అమరగతినొందినవారే. అమరగతికి నోచుకున్న ఈ ముగ్గురు ఖలీఫాలు నిశ్చయంగా హజ్రత్ హుసైన్ (ర) కన్నా శ్రేష్ఠులే. కాని ఇలాంటి ఘటనలు సంభవించినపుడు మనం ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ (మేము అల్లాహ్‌కు చెందిన వారము. నిశ్చయంగా మేము మరలిపోవలసింది ఆయన సన్నిధికే) అని అనటం తప్ప మరేమనగలం?

# హజ్రత్ హుసైన్ (రజి)

## వారి స్ఫూర్తిదాయక గాథ

– యండి ఉస్మాన్‌ఖాన్

మొహర్రం అనగానే అందరికీ గుర్తు వచ్చే పేర్లు హసన్, హుసైన్ (రజియల్లాహు అన్‌హుం). ముస్లింలకే కాదు, ముస్లిమేతర సోదరులకు కూడా ఆ మహనీయుల త్యాగాలు మనసులో మెదులుతాయి. ఆనాడు జరిగిన 'కర్బలా' దుర్ఘటన, దుర్మార్గుల దురాగతాలు, ఆ మహనీయుల అనుచరులపై జరిగిన దౌర్జన్యాలు, వారి కుటుంబీకుల దీనస్థితి, వసిబిడ్డల హాహాకారాలు, శాంతి సామరస్యాలకు వారు చేసిన ప్రయత్నాలు, రాచరిక నిర్మూలనకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు వారు చేసిన కృషి, వేలాది శత్రుసైన్యాన్ని గడగడలాడించి యుద్ధరంగంలోనే అమరులైన ఆ వీరఘట్టం, మృతవీరుల కళేబరాలతో దుష్టుల, దుర్మార్గులైన యజీద్ సైన్యం అవలంబించిన జుగుప్సాకరమైన వైఖరి, వారి ఫాసిస్టు చరిత్ర ఒక్కసారిగా అందరి హృదయాల్లో కదలాడుతుంది.

ముహమ్మద్ ప్రవక్త నిర్యాణం తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో హజ్రత్ అబూబక్ర్ సిద్ధిఖ్ (రజి) ఖలీఫాగా ఎన్నికయ్యారు. ఆయన తరువాత వరుసగా హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి), హజ్రత్ అలీ (రజి)గార్లు ఖలీఫాలుగా ఎంపికయ్యారు. వీరి పరిపాలనా కాలంలో న్యాయం, ధర్మం నాలుగుపాదాలపై నడిచాయి. అన్ని రంగాల్లోనూ సమతూకం నెలకొని ఉండేది. ఎలాంటి హెచ్చుతగ్గులు, తారతమ్యాలు లేకుండా సమన్యాయం, గౌరవమర్యాదలు లభ్యమయ్యేవి. ఈవిధంగా వీరి పరిపాలనాకాలం ప్రపంచ చరిత్రలో ఓ సువర్ణాధ్యాయాన్ని సృజించింది. చివరి ఖలీఫా హజ్రత్ అలీ (రజి) తరువాత ప్రజలు యథాప్రకారం తమ ప్రతినిధిగా హజ్రత్ హసన్ (రజి) గారిని ఎన్నుకున్నారు. కాని కొన్ని అనివార్య పరిస్థితుల నేపథ్యంలో ఆయన అధికారాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నారు. తరువాతి పరిణామాల్లో యజీద్ తనను తాను రాజుగా ప్రకటించుకుని గద్దెనెక్కారు. గత్యంతరం లేని స్థితిలో అత్యధికులు అతడి రాజరికాన్ని అంగీకరించవలసి వచ్చింది. ఈవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన దెబ్బ తగిలింది. ఈ పరిణామం ప్రజాస్వామ్య ప్రియులకు మింగుడు పడలేదు. వాళ్లు ఈ బలవంతపు రాచరికానికి ఎదురు తిరిగారు. ఉద్యమానికి నాయకత్వం వహించే బాధ్యత హజ్రత్ హుసైన్ (రజి) భుజస్కంధాలపై పడింది.

ఇస్లామీ ధర్మశాస్త్రప్రకారం ఏ సమస్యకైనా చర్చలు, సంప్రదింపులే పరిష్కారమార్గాలు. అందుకని ఇమామె హుసైన్ (రజి) ఆ మార్గాన్నే ఎంచుకున్నారు. యాజీద్‌తో చర్చలకోసమని అనుచరులు, కుటుంబంతో కలసి రాజధాని కూఫాకు బయలుదేరారు. కాని మార్గమధ్యంలోనే 'కర్బలా' అనే చోట యజీద్ సైన్యం వారి పరివారాన్ని అడ్డగించి కయ్యానికి కాలుదువ్వింది. దాంతో ఇరువర్గాల మధ్య భీకరపోరు మొదలైంది. శత ృవులతో శక్తివంచన లేకుండా పోరాడుతూ వారి

పరివార సభ్యులు ఒక్కొక్కరుగా నేలకొరిగారు. ధర్మ సంస్థాపన కోసం సాగిన ఈ పోరులో చివరకు హజ్రత్ హుసైన్ (రజి) గారు కూడా వీర మరణం పొందారు. అది మొహర్రం మాసం పదవతేదీ. శుక్రవారం. పోరు సాగుతూనే ఉంది. ఒకవైపు నమాజు సమయం మించిపోతోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ నమాజును విస్మరించని ఆ మహనీయుడు ప్రార్థన చేసుకోవడానికి అవకాశం ఇమ్మని అడిగారు. అందుకు అంగీకరించిన శత్రుసైన్యం వారు సజ్దా నుండి లేస్తే తమకు నూకలు చెల్లినట్లేనని భావించి, యుద్ధనీతికి తిలోదకాలిచ్చి, ప్రార్థనలో ఉన్న ఆ మహనీయుడిని సజ్దా స్థితిలోనే బరిశతో పొడిచి చంపారు. అనంతరం ఆనందంతో చిందులు తొక్కారు. మృతవీరుల తలలను వారి దేహాలనుంచి వేరుచేసి, బరిశలకు, బల్లాలకు గుచ్చి ఎగిరారు, సంబరాలు జరుపుకున్నారు. ఇదీ క్లుప్తంగా ఆనాడు జరిగిన కర్బలా దుర్ఘటన.

హజ్రత్ హుసైన్ (రజి) ఏ విలువల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారో, ఆ విలువల పరిరక్షణ కోసం ప్రయత్నించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత. విలువలు మంటగలసిపోతుంటే, పాలనావ్యవస్థ భ్రష్టుపట్టిపోతుంటే, చూస్తూ కూర్చోవడం ప్రజాస్వామ్య ప్రియుల లక్షణం ఎంతమాత్రం కాదు. వీటిని సమూలంగా మార్చాలంటే 'మొహర్రం' పేరుతో జరిగే అన్ని రకాల దురాచారాలని విసర్జించి, హజ్రత్ హుసైన్ (రజి) ఏ విలువలకోసం ప్రాణత్యాగం చేశారో ఆ సూర్తీని అందిపుచ్చుకోవలసిందే!

అల్లాహ్ మనందరికీ వారి అడుగు జాడల్లో నడిపించుగాక. ఆమీన్.....

## బాల్యం చాలా కీలకం...

నిండా నాలుగేళ్ళు లేకున్నా మాటకు మాట బదులిస్తుంటే చాలామంది తల్లిదండ్రులు 'చిన్న పిల్లాడు కదా' అని వూరుకుంటారు, మురిపెంగా తీసుకుంటారు. ముద్దు ముద్దుగా మాట్లాడే మాటలు ఆ క్షణానికి బాగుంటాయి. కానీ అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో ఎదిరించి మాట్లాడటం అలవాటైపోతుంది.

పిల్లలపై చుట్టూ ఉన్న పరిస్థితులే కాదు ఇంట్లోని వ్యక్తుల ప్రభావమూ పడుతుంది. పిల్లలు అల్లారి చేయకుండా తల్లిదండ్రులు కట్టడి చేయాలనుకుంటారు. కానీ వారే పిల్లల ముందు అరుచుకోవడం, తిట్టుకోవడం చేస్తారు. సందర్భాన్ని బట్టి అబద్ధాలు చెబుతారు. ఎదుటి వాళ్ళని విమర్శిస్తూ ఉంటారు. పిల్లలున్నారన్న విషయాన్ని అసలు పరిగణలోకే తీసుకోరు. కానీ చిన్నారులు వాటన్నింటినీ గమనిస్తుంటారు. ఈ ప్రభావం వాళ్ళ ఆలోచనలూ, ప్రవర్తనపై పడుతుంది. మాటకు మాట బదులివ్వడం, పెద్దా చిన్నా తేడా తెలియకుండా వ్యవహరించడం వంటివి ఈ రంకంగానే వాళ్ళకు అలవాటు అవుతుంది.

అతి గారాబం కొన్నిసార్లు పిల్లల్ని మూర్ఖంగా తయారుచేస్తుంది. అనుకున్నది జరగనప్పుడూ, నలుగురిలో గొప్పతనం చూపించుకోవాలను కున్నప్పుడూ పెద్దా చిన్నా అనే విచక్షణ లేకుండా మాట్లాడేస్తుంటారు. అలాంటప్పుడు పిల్లల తీరును గమనించి,

సరిదిద్దాలి. 'చిన్న పిల్లలకేం తెలుసూ', 'ఈ వయసులో కాకపోతే ఇంకెప్పుడు అలా మాట్లాడతారు' అని వట్టనట్టు వూరుకోకూడదు. ఇలా చేస్తే, అది వాళ్ళకి వూతం ఇచ్చినట్టవుతుంది. ఏం మాట్లాడినా, ఏం చేసినా తప్పులేదనుకుని అదే తీరుని కొనసాగిస్తారు. ఎప్పుడైనా వాళ్ళు చెప్పింది తప్పు అన్నా, సరిదిద్దాలని ప్రయత్నించినా ఎదురు మాట్లాడతారు. అంతదాకా రానివ్వడం ఎందుకు. చిన్నపిల్లలుగా ఉన్నప్పుడూ మంచీ చెడూ చెబుతూ వస్తే మంచిది కదా !

తమని తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేస్తున్నారని, తామేదో కోల్పోతున్నామని అనిపించినప్పుడు దాన్ని వ్యక్తం చేయడానికి ప్రతికూలంగా ప్రవర్తిస్తారు. ఎదిరించి మాట్లాడతారు. వారి బాధకి, అలకకి కారణమేమిటో కనుక్కుని వాటిని దూరం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. 'నీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించు' అని వట్టించుకోనట్టు వదిలేయకూడదు. వాళ్ళ మనసులోని బాధను ఎప్పటికప్పుడు తీర్చాలి.

**మంచి నడవడికను నేర్పడం కన్నా ఒక తండ్రి తన పిల్లలకు ఇవ్వగలిగిన మంచి బహుమానము మరొకటి లేదు**

# సంపాదకీయం

కొంతకాలంగా మన దేశ పరిస్థితులు చాలా వికృతంగా మారాయి. ఒక వైపు ఉగ్రవాదులు మరో వైపు మతోన్మాదులు దేశంలో అశాంతిని నెలకొల్పారు. శాంతి, మతసామరస్యాలతో కళకళలాడే మన దేశ రూపురేఖల్ని పూర్తిగా మార్చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి పరిపూర్ణ నిదర్శనమైన మన భారతావనిని ముక్కలు ముక్కలుగా విభజించేశారు. పండుగలు, పర్వదినాలు వస్తుంటే ఇవాళ ముఖాలలో సంతోషం కన్నా భయాందోళనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏమౌతుందో, ఎక్కడ ఎం జరుగుతుందో అని అందరూ భయపడుతున్నారు. ఈ నేపద్యంలో మానవత్వానికి విలువనిచ్చే ప్రతి ఒక్కరికి ఒక మంచి సందేశాన్ని అందిస్తూ అక్టోబర్ 2 2015న సాక్షీ దినపత్రిక ఎడిటోరియల్ కాలంలో "ఉన్మాదానికి పరాకాష్ట" పేరుతో ఓ వ్యాసం ప్రచురితమైంది. దేశంలో నెలకొన్న ఈ పరిస్థితులను చూసి వ్యాస రచయిత తన కన్నీటిని సిరగా చేసి ఈ అమూలమైన వ్యాసాన్ని వ్రాశారు. వారికి కృతజతాభినందనలు తెలియజేసుకుంటూ వారి వ్యాసంతో మా పత్రికను అలంకరించు కుంటున్నాము.

## ఉన్మాదానికి పరాకాష్ట

కళ్లెదుట ఉన్న మనిషిని కడతేర్చడానికి ఎన్ని కారణాలుంటాయి? కక్ష కావొచ్చు... డబ్బు కావొచ్చు...కులం, మతం, ప్రాంతీయత వంటివి కావొచ్చు. హత్యలకు ఇలాంటి కారణాలెన్నో నిత్యం మీడియాలో కనబడుతుంటాయి. కానీ

తినే తిండి కారణంగా ఒకరి ఇంటిపై దాడిచేసి, ధ్వంసం చేసి ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం ఊహకందనిది. కానీ విద్వేషం అధికారమై ఊరేగుతున్నప్పుడు, వదంతులే దాని ఊపిరైనప్పుడు ఏదైనా సంభవించవచ్చు. మంగళవారం రాత్రి దేశ రాజధాని నగరానికి కేవలం 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసారా అనే పల్లెటూళ్లో ఒక పేద కుటుంబంపై వందమందికిపైగా జనం రాళ్లు, కట్టెలు చేతబూని 52 ఏళ్ల మహమ్మద్ అఖ్‌లాఖ్ అనే వ్యక్తిని బయటకు ఈడ్చుకొచ్చి కొట్టి చంపేశారు.

అడ్డొచ్చిన అతని 20 ఏళ్ల కొడుకు డానిష్‌ను తీవ్రంగా గాయపరిచారు. ఆ యువకుడు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆ కుటుంబం గోమాంసం (బీఫ్) తింటున్నదని ఒక గుడి పూజారి చెప్పిన మాటలు విని ఉన్మాదులు రెచ్చిపోయారని పోలీసులు అంటున్నారు. ఊళ్లో పెత్తనం చలాయించే ఠాకూర్లే ఇదంతా చేయించారని మరికొన్ని కథనాలు చెబుతున్నాయి. తానూ, తన కుమార్తె కాళ్లావేళ్లాపడినా ఆ ఉన్మాదులు కనికరించలేదని.. పైగా అసభ్యంగా ప్రవర్తించారని, నోటికొచ్చినట్టు దూషించారని... ఇంట్లోని సమస్తమూ ధ్వంసం చేసి పోయారని, బంగారు నగలు అపహరించారని అఖ్‌లాఖ్ భార్య చెబుతున్నది.

ఇరుగు పొరుగు ఇళ్లకు వెళ్లి ఈ దురంతాన్ని ఆపించమని వేడుకున్నా తనది అరణ్యరోదనే అయిందని ఆమె విలపిస్తున్నది. అఖ్‌లాఖ్ పెద్ద కుమారుడు సర్తాజ్ చెన్నైలోని వైమానిక దళంలో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్న డానిష్ ప్రస్తుతం ఎన్టీపీసీలో వెల్డర్‌గా పనిచేస్తూ సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. కుమార్తె సజిదా నోయిడా యూనివర్సిటీలో చదువుకుంటున్నది. అఖ్‌లాఖ్ అంటే విచక్షణా జ్ఞానమని అర్థం. పేరుకు తగినట్టే అఖ్‌లాఖ్‌కు ఆ జ్ఞానం పుష్కలంగా ఉంది. కనుకనే తాను పెద్దగా చదువుకోక పోయినా, కమ్మరి పని చేస్తున్నా పిల్లల్ని ఎంతో బాధ్యతగా పెంచి ప్రయోజకుల్ని చేయగలిగాడు.

ఎప్పుడూ ప్రశాంతంగా, సఖ్యతతో ఉండే తమ ఊరు ఎందుకో ఈమధ్య విద్వేషంతో రగులుతున్నదని అక్కడివారు అంటున్నారు. ముఖ్యంగా రెండేళ్లక్రితం ముజఫర్‌నగర్‌లో హిందూ, ముస్లిం ఘర్షణలు తలెత్తాక ఆ ఊరు తీరు మారిందట. కొన్ని ముస్లిం కుటుంబాలు భయంతో ఆ ఊరొదిలి వెళ్లిపోయాయట. అఖ్‌లాఖ్ ఇంత ఘోరాన్ని ఊహించి ఉండడు. తమ బతుకేదో తాము బతుకుతున్న తమపై ఎవరు దాడి చేస్తారన్న ధీమా కావొచ్చు. కానీ విద్వేషం ఊరకే ఉండదు. అది సంబంధం లేనివారిని కబళించడానికి కూడా వెనకాడదు. దీన్ని ఆలస్యంగా గ్రహించిన అఖ్‌లాఖ్ కుటుంబం ఆ ఊరు విడిచి వెళ్లడానికి సిద్ధపడుతోంది. ఉన్మాదంతో ఊగిపోయిన గుంపు సరే...యూపీ పోలీసులకు కూడా ఇంగిత జ్ఞానం కొరవడింది.

ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు హంతకులెవరో ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నించడంకంటే అఖ్‌లాఖ్ ఇంట్లో ఉన్న మాంసం ఎలాంటిదో తెలుసుకోవడానికి ఆసక్తి చూపారు. దాన్ని ఫోరెన్సిక్ పరీక్షకు పంపారు! బీజేపీ అధికారంలో ఉన్న ఒకటి రెండు రాష్ట్రాల్లో మినహా ఎక్కడా బీఫ్ నిషిద్ధ పదార్థం కాదు.

దాన్ని తెచ్చుకోవడం, తినడం నేరం కాదు. యూపీలోని గో పరిరక్షణ చట్టం ప్రకారం గోవధకు పాల్పడితే ఏడేళ్ల శిక్ష ఉంటుంది. ఒకవేళ అఖ్‌లాఖ్ కుటుంబం ఆ నేరానికి పాల్పడిందనుకున్నా అరెస్టు చేయాల్సిందీ...కేసు పెట్టాల్సిందీ ప్రభుత్వ యంత్రాంగమే తప్ప ఉన్మాదులు కాదు. అలాంటపుడు పోలీసులు ఆ మాంసాన్ని ఫోరెన్సిక్ పరీక్షకు పంపడంలోని ఔచిత్యమేమిటి? ఇది బాధితుల్నే నేరస్తులుగా అనుమానించడం కాదా? ముజఫర్‌నగర్ మత ఘర్షణల్లో ఇప్పటికే తమ చేతగానితనాన్ని చాటుకున్న యూపీ పోలీసుల నిర్వాకంలో ఇది మరో అధ్యాయం. ఇంత ఘోరం జరిగాక పరీక్షలో ఆ మాంసం మటనేనని నిర్ధారణ అయింది. తమ ఇంట్లో ఉన్నది మటన్ అని తేలితే మా నాన్నను తిరిగి తెచ్చిస్తారా అని సజిదా అడుగుతున్న ప్రశ్నకు ఇప్పుడు జవాబిచ్చేవారు లేరు.

గత కొంతకాలంగా దేశంలో ఏర్పడిన పరిస్థితుల పర్యవసానంగానే బిసారా ఉదంతం జరిగింది. ముస్లింల విషయంలో విద్వేషపూరిత ప్రకటనలు పరాకాష్టకు చేరుకున్న దశలో స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ జోక్యం చేసుకుని వాటిని ఆపవలసి వచ్చింది. వీటికి తోడు ఆహారపుటలవాట్లపై లేనిపోని చర్చ రేకెత్తించడంతోపాటు జైనుల పండగ సందర్భంగా మాంసం అమ్మకాలను నిషేధిస్తూ మహారాష్ట్ర, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉత్తర్వులు జారీచేశాయి. ఈమధ్యే కేంద్ర సాంస్కృతిక మంత్రి మహేష్ శర్మ రాబోయే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు మాంసం అమ్మకాలు నిలిపేయాలని సూచించారు. ఈ ఘోర దురంతం చోటు చేసుకున్న బిసారా గ్రామం ఆయన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోనిదే. ఈ ఉదంతాన్ని చర్య–ప్రతిచర్యగా చూడాలి తప్ప దీని వెనక ఏదో పథకం ఉన్నదనుకోవడం సరికాదని ఆయన చెబుతున్నారు.

భిన్న మతాలు, సంస్కృతులు, భాషల సమ్మేళనంగా ఉన్న మన దేశంలో వేర్వేరు ఆహారపుటలవాట్లున్నాయి. దేశ జనాభాలో దాదాపు 80 శాతంగా ఉన్న దళితులు, ఆదివాసీలు, ముస్లింలు, క్రిస్టియన్లు, కొన్ని వెనకబడిన కులాలవారూ బీఫ్ తింటారు. పైగా ప్రపంచంలో గొడ్డు మాంసాన్ని అమెరికాకు ఎగుమతి చేసే దేశాల్లో మన దేశానిదే ప్రథమ స్థానం. ఆ తర్వాత బ్రెజిల్, ఆస్ట్రేలియా లుంటాయి. ప్రపంచంలో బీఫ్ ఎగుమతుల్లో మన దేశం వాటా 23.5 శాతం. ఇది నిరుటితో పోలిస్తే 3 శాతం అధికం.

అత్యధికులు భుజించే... భారీయెత్తున వ్యాపారం జరిగే గొడ్డు మాంసంపై అనవసర చర్చ లేవనెత్తడం, దాన్ని తినరాదంటూ సుద్దులు చెప్పడం...నిషేధించడానికి పూనుకోవడం కపటత్వం అనిపించుకుంటుందని మన రాజకీయ నాయకులకు తోచకపోవడం విచిత్రం. పై స్థాయి నేతల్లో ఉండే ఈ తరహా ఆచరణ కిందికొచ్చేసరికి ఉన్మాద బృందాలను తయారుచేస్తోంది. జంతు ప్రేమ మంచిదే కావొచ్చు... వాటిని పూజించడంవల్ల పుణ్యం వస్తుందని అనుకోవచ్చు. కానీ తోటి పౌరుల్ని మనుషులుగా గుర్తించలేనివారూ, గౌరవించలేని వారూ సమాజానికి చీడపురుగులవుతారని తెలుసుకోవాలి.

## నిజం చెప్పాలంటే నీతి ఉండాలి
## మంచి చేయాలంటే మానవుండాలి

*సెప్టెంబరు వస్తే చాలు బీజేపీ, ఆరెస్సెస్ మరియు ఇతర నేష్నలిష్ట్ పార్టీలు, సంస్థలు, మతోన్మాదులు రాష్ట్రంలో పలు చోట్ల, ప్రత్యేకించి హైదరాబాదులో ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తూ 17 సెప్టంబర్ హైద్రాబాద్ విమోచనదినం అని అధికారికంగా ప్రకటించాలని, ఆ రోజు స్కూళ్ళలో, ప్రభుత్వకార్యాలయాలలో వేడుకలు జరపాలని డిమాండ్ చేస్తుంటారు. వారి వాదన ఏమిటంటే నిజాం పరిపాలకులు బ్రిటీషర్ల వలే మూర్ఖులు, మతోన్మాదులు, హిందువులను హింసించుకుతినేవారు, మతం మార్చుకోవాలని పట్టి పీడించేవారు, మతం మార్చుకొనచో నరక యాతనలు పెట్టేవారు. బ్రిటీష్ పరిపాలకుల నుండి విముక్తి లభించిన రోజును మనం ఏ విధంగా అధికారికంగా వేడుకలు జర్పుకుంటున్నామో అదే విధంగా నిజాం పరిపాలకుల నుండి విముక్తి లభించిన రోజును కూడా అధికారికంగా వేడుకగా, కనుల పండుగగా జరపాలి.*

ఇందులో ఎంత వాస్తవం ఉంది? నిజంగానే వారు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడ్డారా? మన హిందూ సోదరులపై ఇలాంటి అఘాయిత్యాలు చేశారా? అంటే వివేకమంతుడైన ప్రతి ఒక్కడు కానే కాదని సమాధానమిస్తాడు. ఎందుకంటే బలవంతంగా ఇస్లాం స్వీకరించేట్లు చేయడాన్ని ఇస్లాం ధర్మము సహించదు, అలా చేయమని బోధించదు. అంతే కాదు దాన్ని ఖండిస్తూ అలా చేసేవారికి తీవ్ర జడిపింపు ఇస్తుంది. ఈ విషయాన్ని మీరు క్రిందటి సీర్షికలో చాలా వివరంగా చూశారు. సరే ఆ ఇస్లాం దీన్ని అనుమతించకపోయినా ఆ పరిపాలకులందరూ ఇస్లాంకు విరుద్ధంగా నడుస్తూ హిందువులను ముస్లింలుగా మార్చేందుకు ప్రయత్నించారు అని అంటే మరి ఒకటా రెండా మొత్తం 800 సంవత్సరాలు పరిపాలించిన తరువాత కూడా దేశ జనాభాలో 84% హిందువులే ఉన్నారంటే అది నమ్మసఖ్యము కాని విషయం. అలాగే రెండు శతాబ్దాల బ్రిటీషు దౌర్జన్యాన్ని సహించక పోరబాటను ఎంచుకున్న భారతీయులు ఎనిమిది శతాబ్దాలు ఏ పోరాటము లేకుండా మౌనం వహించారంటే ఎలా నమ్మమంటారు.

ఈ వాస్తవాన్ని ఆధారాలతో రుజువు చేసే అవసరం లేదు. కాని అభం శుభం తెలియని చిన్న వయస్సు నుండి ఇదే అబద్ధాన్ని మాటి మాటికి వినిపిస్తుంటే కొందరు వారి విచక్షణాబుద్ధిని ఉపయోగించకుండా వీరి మాటల్లో కొంత నత్యముందేమోనని సంకోచములో పడిపోతున్నారు. ఎలా సంకోచములో పడరు? ఎనిమిదవ తరగతి టెక్స్టు బుక్కు నుండి మొదలుకొని ఈ అబద్ధాన్ని నమ్మించే ప్రయత్నంలో ఉన్నారు మరి. అందుకే ఈ సీర్షికలో ఈ మరుగుజ్జుల మాటల్లోని వాస్తవికతను బయటపెట్టడానికి రెండు వ్యాసాలను పాఠకులకు అందిస్తున్నాము. మొదటి వ్యాసం "జనం సాక్షి" పత్రికలో వెలువడిన వ్యాసం. రెండవది "ది రేప్ ఆఫ్ హైద్రాబాద్" పేరుతో డాక్టర్ లింగాల పాండు రంగా రెడ్డి గారు వ్రాసిన పుస్తకం యొక్క 7–11 పేజీల నుండి గ్రహించబడిన వ్యాసం. ప్రతీ విషయాన్ని ఎన్నో బలమైన ఆధారాలతో రుజువుచేస్తూ వ్రాయబడిన ఈ విలువైన పుస్తకం మొత్తాన్ని

అనువదించి పత్రికలో అయితే అందించలేము. ఇన్‌షాల్లాహ్ త్వరలో ఆ పుస్తకాన్ని పీ.డీ.ఎఫ్ ఫైల్ రూపంలో మా ఫేస్ బుక్ పేజ్ మరియు వెబ్‌సైట్ పై ఉచితంగా అందిస్తాము. ముందుగా పత్రికలోని వ్యాసాన్ని తిలకించండి:

**నిజాం పాలన నిప్పులాంటి నిజాలు**

జనం సాక్షి దినపత్రిక 18 సెప్టెంబర్ 2012;

*"ఈ క్రింది లింక్‌లో ఈ న్యూస్‌ను చూడగలరు:* http://janamsakshi.org/నిజాం-పాలన-నిప్పులాంటి-న

**సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహానికి దినమే**

నిజాం రాజు సెక్యులర్ కాదు. పక్కా నియంత అని, ప్రజలను పట్టి పీడించాడని డప్పు కొట్టి ప్రచారం చేస్తున్న కొందరు బూటకపు నాయకులు, తమ అక్షరాలతో ప్రజల మెదడు తొలుస్తున్న మరి కొందరు మతతత్వవాద రచయితలు కావాలని ఓ ముస్లిం రాజును మతమౌఢ్యుడుగా ప్రచారం చేస్తున్నారు. నిజాం నవాబు వాస్తవ వ్యక్తిత్వం కనుమరుగు చేయడానికి కుట్ర చేస్తున్నారు. నవాబు ముమ్మాటికీ పక్కా సెక్యులర్. ఆయన పాలనలోని ఎన్నో విషయాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. వాటిలో కొన్నింటిని పరిశీలిస్తే ముందుగా చెప్పుకోవాల్సింది ఆయన హయాంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిందని చెబుతుంటారు. ఈ పోరాటం నిజాం హయాంలో 1947లోనే మొదలైనా 1951 వరకు కొనసాగింది. ఈ పోరాటం ఒకవేళ నిజాంకు వ్యతిరేకంగా జరిగి ఉంటే 1948లో నిజాం గద్దె దిగగానే ఆగిపోవాల్సింది. కానీ, 1951 వరకు అంటే మూడేళ్లు ఎక్కువగానే సాగింది. దీన్ని బట్టి సాయుధ పోరాటం నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగింది కాదని స్పష్టమవుతున్నది. వాస్తవానికి ఈ పోరాటం భూముల కోసం, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, సోషలిస్టు పాలన కోసం జరిగింది. కానీ, చరిత్రను వక్రీకరించి దాన్ని నిజాంకు అంటగడుతున్నారు. ఒకవేళ సాయుధ పోరాటం నిజాం పాలనకు వ్యతిరేకంగానే జరిగి ఉంటే, నవాబును భారత ప్రభుత్వం రాజ్ ప్రముఖ్‌గా ఎందుకు నియమించేది. ఇలా అబద్ధాలు ప్రచారం చేయడం కొందరు అలవాటుగా మార్చుకున్నారు. సాయుధ పోరాటం మొదలయ్యాక నిజాం పాలన సాగింది కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే. ఈ కాలంలో మృతి చెందింది 2 వందల మంది కాగా, ఆ తరువాత మూడేళ్లలో 10 వేల మంది దాకా మృతి చెందారు. ఇది తెలుసుకోవాల్సిన పచ్చి నిజం. తెలంగాణ భారత్‌లో విలీనమయ్యాకే ఎక్కువ మంది అమాయకులు బలయ్యారనే విషయం పై అంకెలను చూస్తే తెలిసిపోతుంది. నిజాం మతతత్వవాది అని కూడా చచ్చు రచనలు చేస్తున్నారు. కానీ, నిజాం పాలనలో ఏనాడూ మత విద్వేషాలు చెలరేగినట్లు ఆధారం ఒక్కటీ లేదు. ఓసారి అలీఘఢ్ ముస్లిం యూనివర్సిటీ నిర్మాణ సమయంలో కొందరు దాని ప్రతినిధులు నిజాంను కలిసారు. ఆయనతో దేశం మొత్తం మీద అత్యంత ధనిక రాజు మీరే కదా.. ఇది ముస్లింల కోసం నిర్మిస్తున్న విశ్వవిద్యాలయం కాబట్టి.. ఓ ముస్లిం రాజుగా ముస్లింల కోసం జరుగుతున్న ఈ సత్కార్యానికి మీరే అధిక చందా ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన నవాబు

మీరు చెప్పింది నిజమే కావచ్చు.. కానీ, నా పాలన అధిక శాతం హిందువులపై సాగుతున్నది. మా రాజ్య ఖజానాకు పెద్ద ఎత్తున పన్నులు కడుతున్నది హిందువులు. నా ఖజానాలో ఉన్నదంతా ప్రజల సొమ్ము కాబట్టి దాన్ని దుబారాగా దానం చేసే హక్కు నాకు లేదు. నేను ఇంతకు ముందు బెనారస్ హిందూ యూనివర్సిటీకి ఎంత సొమ్ము విరాళంగా ఇచ్చానో.. ఇప్పుడు ఈ ముస్లిం యూనివర్సిటీకి ఇస్తాను అని ఆ వచ్చిన ప్రతినిధులతో చెప్పి తాను సెక్యులర్ అని నిజాం ప్రభువు చెప్పకనే చెప్పాడు. అదే విధంగా తన ఆస్థాన మంత్రి పింగళి వెంకటరెడ్డిని పిలిపించి బెనారస్ యూనివర్సిటీకి ఎంత మొత్తం విరాళంగా ఇచ్చారో కనుక్కుని అంతే నిధులను అలీఘఢ్ యూనివర్సిటీకి ఇప్పించాడు. ఇదే కాకుండా నిజాం హయాంలో అత్యంత ప్రతిష్టాత్మక, ఉన్నత పదవి అయిన మంత్రిగా కూడా అక్కన్న, మాదన్నలు, పింగళి వెంకటరెడ్డి పని చేశారు. ఇంకో సంఘటన కూడా ఇక్కడ చెప్పుకోవాలి. హై కోర్టు నిర్మాణ సమయంలో నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఇంజినీరు నవాబుతో హై కోర్టు నిర్మాణానికి ఆలయం అడ్డుగా ఉందని, దాన్ని తొలగిస్తేనే నిర్మాణ పనులు సజావుగా సాగుతాయని తెలిపాడు. దీనికి నిజాం ఆలయాన్ని తొలగిస్తే హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని, అదే జరిగితే మనం వాళ్లకు అన్యాయం చేసినవాళ్ల మవుతామని, అన్యాయపు పునాదుల మీద నిర్మించు న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని భవిష్యత్తులో ప్రజలు నమ్మరని, కాబట్టి ఆలయాన్ని అలాగే ఉంచి, న్యాయస్థాన నిర్మాణం సాగించాలని సదరు ఇంజినీరును ఆదేశించారు. అంతగొప్ప సెక్యులర్ నిజాం నవాబు. కానీ, కొందరు చరిత్ర తెలియని చరిత్రకారులు నాటి కాలంలో ప్రతాపరెడ్డి దేశ్‌ముఖ్‌ను ఉద్దేశించి జన నాట్య మండలి పుస్తకంలో రాసిన 'బండెన్క బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి' అన్న పాటను నిజాంకు వ్యతిరేకంగా రాసినట్లు వక్రీకరించి ఓ సినిమాలో పాడించి నిజాం ప్రతిష్టను దెబ్బతీశారు. అదే కాలంలో వచ్చిన 'రంగూ రంగుల నెహ్రూయ్యా.. నీ రంగు బయటపడ్డది గదా నెహ్రూయ్యా' అంటూ వచ్చిన పాట మాత్రం నేడు ఎక్కడ కూడా వినిపించదు. ఇలా ప్రజలకు అన్యాయంగా అబద్ధపు సందేశాన్నిచ్చారు. నిజాం పాలన అనగానే ముందుగా రజాకార్ల అకృత్యాలు చేసినట్లు చెబుతుంటారు. ప్రజలపై దాడులు చేయించి, వారి ధన, మానాలను దోచుకున్నట్లు చెబుతుంటారు. రజాకార్ల దాడులు జరిగింది నిజమే. కానీ, వాటితో నిజాం నవాబుకు ఎలాంటి సంబంధం లేదు. రజాకార్లను తయారు చేసింది నిజాం కాదు ఖాసిం రజ్వీ అనే ఓ ప్రభుత్వాధికారి. ఈ దాడులు జరుగుతున్న విషయాన్ని కూడా నిజాంకు తెలుపలేదు. కొందరు దోపిడీ దొంగలు చేస్తున్నట్లు ఆయనకు చేరవేశారు. ఆ తరువాత విషయాన్ని తెలుసుకున్న నిజాం ఈ దాడులను తీవ్రంగా ఖండించాడు. ప్రభుత్వ సైన్యం ఉండగా, మళ్లీ రజాకార్లను తయారు చేయించి దాడులు చేయించాల్సిన అవసరం లేదని ఇక్కడ అందరూ అర్థం చేసుకోవాలి. నిజాం పాలనలో ప్రజలు మత సామర్యంతో సహజీవనం చేశారన్నది చరిత్రకెక్కని సత్యం. నిజాం జీవితం కూడా నిరాడంబరంగా సాగింది. ఆయన ఏనాడూ

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయలేదు. ఎవరైనా చేయాల్సి వసబ్బుందని చెప్పినా ఒప్పుకోలేదు. టోపీల వ్యాపారాన్ని తన కుటుంబ సభ్యులతో చేయించి, ఆ వచ్చిన లాభాలతోనే తన దైనందిన కార్యక్రమాలు కానిచ్చాడు. ఇంత కన్నా బాగా నిజాం సెక్యులర్ గురించి చెప్పుకోవాల్సి పని లేదు. ఇక నిజాం హయాంలో జరిగిన అభివృద్ధి తప్పితే.. 1948 సెప్టెంబర్ 17 నుంచి నేటి వరకు పాలన సాగిస్తున్న సీమాంధ్ర పాలకులు చేసిందేమీ లేదన్నది సుస్పష్టం. ఆ విషయాన్ని పరిశీలిస్తే ఒక్క హైదరాబాద్‌లోనే నిజాం చేసిన అభివృద్ధి చాలు ఆయన రాజ్యదక్షతను చెప్పడానికి. నిజాం సాగర్ నుండి మొదలు పెడితే వేల సంఖ్యలో గొలుసుకట్టు చెరువులు, ఆర్డీఎస్ కూడా తవ్వించి, వాటి కింద లక్షల ఎకరాల్లో సాగుకు నీరందించిన దూరద ృష్టి ఆయనది. ఒక్క హైదరాబాద్‌లోనే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, హుస్సేన్ సాగర్ లాంటి ఎన్నో మంచి నీటి జలాశయాలను తవ్వించాడు. 'నిజాంకా నల్లా.. 24 ఘంటే ఖుల్లా' అన్న నినాదంతో 24 గంటలు ప్రజలకు ఉచిత నల్లా కనెక్షన్లను ఇప్పించాడు. ఇక్కడ కూడా ఓ ప్రభుత్వాధికారి నల్లా నీటి సరఫరాకు సుంకం వసూలు చేద్దామని చెబితే దీనికి కూడా నిజాం ససేమిరా అన్నాడు. సహజ సిద్ధంగా వస్తున్న వనరు (ఖుద్రతీ)పై సుంఖం విధించే హక్కు మానవులకు లేదని సదరు అధికారికి స్పష్టం చేసిన నిజాం నవాబుది. ఇప్పుడున్న సీమాంధ్రుల పాలన చరిత్రను తిరగేస్తే ఉన్న మొత్తం చెరువులను కబ్జాలకు పాల్పడుతున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లయితే విషతుల్యం చేసేశారు. నల్లాపై ట్యాక్స్ ఎత్తివేసుడు దేవుడెరుగు ఉన్న నీళ్లను కూడా సరిగా చేయడం లేదన్నది మనం చూస్తూనే ఉన్నాం. వీళ్లకు నిజాం నవాబును నిందించే అర్హత ఉందా అని అందరూ ప్రశ్నించుకోవాలి. నిర్మాణాల విషయానికి వస్తే నేడు పాలన వ్యవహారాలు నడిచే మన రాజధాని హైదరాబాద్‌లో అన్ని ప్రధాన కార్యాలయాలు నిజాం హయాంలో నిర్మించినవే. సెక్రెటేరియట్‌తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, సెంట్రల్ లైబ్రరీ, హై కోర్టు, ఆస్పత్రుల్లో ఉస్మానియా హాస్పిటల్, నీలోఫర్ చిన్న పిల్లల దవాఖానా, ఎఎన్‌జే కాన్సర్ ఆస్పత్రి, నిమ్స్ దవాఖానా ఇలా చెప్పుకుంటూ పోతే ఆ నిర్మాణాల చరిత్రను రాస్తూ పది పుస్తకాలైనా అచ్చేయవచ్చు. నాటి సెప్టెంబర్ 17కు ముందు నుంచి నేటి సెప్టెంబర్ 17 వరకు జరిగిన అభివ ృద్ధిని పరికిస్తే సీమాంధ్ర పాలకులకు నిజాం నవాబుకు ఎక్కడ కూడా పోలిక లేదు. ఆయన బెస్ట్ అయితే వీళ్లు వేస్ట్ అని స్పష్టంగా తెలిసిపోతుంది. అంత మంచి పాలన నుంచి విద్రోహంగా విలీనానికి పాల్పడ్డ నాటి పాలకులది చారిత్రక తప్పిందమే. అందుకే, సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే. నిజాం పక్కా సెక్యులరే. ఇది సత్య దూరం ఏ మాత్రం కాదు.

## "ది లేస్ట్ ఆఫ్ హైద్రాబాద్"

హైద్రాబాద్ స్టేట్ యొక్క చివరి నవాబ్ "నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్" భరత దేశపు లో ఒకరు. 1911లో వారు రాజ్యాధికారాలను స్వీకరించారు. అదే సంవత్సరం బ్రిటీషర్లు తమ రాజధానిని కల్కత్తా నుండి ఢిల్లీకు మార్చారు. 1947లో బ్రిటీష్ పరిపాలన ముగిసింది, 1948లో ఆసిఫియ్యా సామ్రాజపు సూర్యుడు

కూడా అస్తమించాడు. ఈ రెండు రాజ్యాల పరిపాలకులు తమ తమ రాజ్యాల అభివృద్ధిలో ఎంతో గొప్ప పాత్ర వహించారు. అయినప్పటికీ ఈ రెండు సాంరాజ్యాలు మంచిపేరు సాధించలేకపోయాయి. మనం తెలుసుకోవలసిందేమిటంటే ఆనాటి చరిత్రకారుడు విల్ డోరెంట్ "ది స్టోరీ ఆఫ్ సోలాడీషన్" అను పుస్తకంలో హైద్రాబాద్ మరియు మైసూర్ ఆనాటి అభివృద్ధి చెందిన ప్రదేశాలుగా పేర్కొన్నాడు. అలాగే జాన్ లా 1914లో "మోడ్రన్ హైద్రాబాద్ డక్కన్" అనే పుస్తకం రాశాడు. అందులో హైద్రాబాద్ సంస్థానం గురించి, అక్కడి పరిపాలన విధానాల గురించి, రైల్వే సిస్టం, బస్, పోస్టల్ సర్వీస్ మరియు కరంట్ సప్లయి గురించి ఎన్నో వివరాలను పొందపర్చాడు. హద్రాబాద్‌లో మద్రాస్ కంటే చాలా ముందు, 1913 లోనే కరంటు ఉత్పత్తి మరియు నవ్లయి ఆరంభమైపోయినట్లు పేర్కొన్నాడు.

నోబుల్ పురస్కార గ్రహిత సర్ సీవీ రామన్ యొక్క దరఖాస్తు మీద హైద్రాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ" కోసం ఆ రోజులో ఒక లక్ష రూపాయిలు ఇచ్చేందుకు అంగీకరించాడు. (ఆధారం: ఫర్మాన్ 25/రజబ్ 1335 హిజ్రీ అంటే 17/మే 1917) అలాగే మదన్ మోహన్ మాల్వియా ధర్ఖాస్తు మేరకు బనారస్ హిందూ యూనివర్సిటీ కొరకు 1 లక్ష రూపాయిలు విరాళంగా ఇచ్చాడు. ఇది తెలుసుకున్న సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ అలీగడ్ ముస్లిం యూనివర్సిటీ కోసం దారఖాస్తు ఇవ్వగా 50,000 రూపాయిలు విరాళంగా ఇచ్చాడు. రెండు యూనివర్సిటీలకు ఇచ్చిన గ్రాంట్‌లో ఈ తేడా ఎందుకని సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ప్రశ్నించగా హిందువులు ముస్లింల కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని సమాధానమిచ్చాడు.

వాస్తవంగా చూస్తే వారు తెలుగు భాష అభివృద్ధి కొరకు ఎంతో పాటుపడ్డారు. "ఈ దేశం ఎదిగినా" పుస్తక రచయిత "రాజా హరివిల్లు సుబ్బారావ్" గార్ని ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసర్‌గా నియమించారు. ఆ తరువాత సుబ్బారావు కోరికపై తెలుగు ఎకాడమీని స్థాపించడమే కాకుండా దాని అభివృద్ధి కోసం ప్రతీ ఏట 4,000 రూపాయిలు జారీ చేశారు. శ్రీ శ్రీ గా పేరు గాంచిన ప్రముఖ కవి శ్రీరంగం స్రీనివాసరావ్ కూడా ఈ అకాడమీలోనే పనిచేసే వారు.

పాఠకులారా ! ఆశ్చర్యకరమైన మరో విషయం ఏమిటంటే ఏషియా వాసులపై ఆరోజుల్లో ఆఫ్రికన్‌లు విధించిన దౌర్జన్యకరమైన చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి ఎం.కే గాంధీ గారికి నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గారు ఆర్థిక సహాయము అందించేవారు. అలాగే ఔరంగాబాద్ లో 157 ఎకరాల భూమిని డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ కు విరాళంగా ఇచ్చింది కూడా నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గారే. అంబేద్కర్ గారు ఆ భూమిలో తన నివాసాన్ని ఏర్పర్చుకొని అక్కడ మిలన్ద్ ఎడ్యుకేషనల్ సొసైటీని కూడా స్థాపించారు. ఏడవ నిజాం డెహ్రాడూన్ లో ఇండియన్ మిలటరీ ఆకేడమి స్థాపిచడానికి చాలా పెద్ద మొత్తును విరాళంగా ఇచ్చారు. అందుకే ప్రభుత్వం అక్కడి ఓ బిల్డింగ్‌కు నిజాం పేరు పెట్టింది. అదే విధంగా వారు రెండు స్కూళ్ళ నిర్మాణానికి పెద్ద యెత్తున ఆర్థిక సాయం

చేయగా వాటి ట్రస్టీలు హాస్టల్‌కు హైదరాబాద్ హౌస్ అని పేరు పెట్టారు. గౌరవనీయులైన రాజీవ్ గాంధీ గారు కూడా అక్కడ బస చేశారు. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గారి దాత ృత్వం, ఔదార్యం, దానశీలత చాలా . వారు మందిరాల కొరకు కూడా చాలా ఆర్థిక సాయం చేసేవారు. (ఆధారం: ఆంధ్రప్రదేశ్ ఆరై?వే : ఫైల్ 77, లిస్ట్ 3, సీరియల్ నం: 224)

**వారు మందిర సంక్షేమం కోసం ఇచ్చిన విరాళాల వివరాలు:**

యాద్గిరి గుట్ట దేవస్థానానికి : 82,825/–
శ్రీరామ్ బాగ్ మందిరానికి: 50,000/–
భద్రాచలం మందిరానికి: 50,000/–
శ్రీ బాలాజీ తిరుపతి : 80,000/–

మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గారు మంచి ఆలోచనాపరులు, అందరినీ సమాన దృష్టితో చూసే వారు. వారు ఏ విధంగానైతే వారి ప్రభుత్వంలో పనిచేసే ముస్లింలకు హజ్ చేసేందుకు ఆరు నెలల లీవ్ జీతంతో సహా ఇచ్చేవారో అదే విధంగా హిందువులకు కూడా తీర్థయాత్రలకు వెళ్ళిరావడానికి లీవ్ ఇచ్చేవారు. (ఆధారం: ఏ.పీ అరే?యివ్: ఫైల్ 84, లిస్ట్ 1, సీరియల్ 119)

అక్టోబర్ 1913లో శ్రీ జాన్ మార్షియల్ డైరెక్టర్ జెనరల్ ఆఫ్ ఆర్కియాలజీ (ఇండియా) కు పురాతనమైన అజంతా శిల్పాల మరమ్మతు పై ద ృస్తిసారించాల్సిందిగా కోరుతూ, అవసరమైతే దాని ఖర్చు కూడా తామే భరిస్తామని లేఖ ్రాసింది మరెవరో కాదు నవాబ్ మీర్ ఉ స్మాన్ అలీ ఖాన్ గారే. వారు సంస్కృత భాష పరిరక్షణ మరియు మహాభారతం యొక్క వ్యాప్తి కొరకు భండారక్ ఓరియంటల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ పూనా కు 10 సంవత్సరాల వరకు ప్రతి ఏటా 25,000 రూపాయిల విరాళాన్ని ప్రకటించారు. కుల మత బేధాలకు అతీతంగా హైదరాబాద్ లోని విద్యార్థుల ఉన్నత చదువుల కోసం డాక్టర్ గోపాల కృష? గోకులే గారి స్మారకంగా స్కాలర్షిప్ అందజేశారు.

ఇవాళ నిజాంను ఓ మతోన్మాదిగా ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే వారు ఇవాల్టి పొలీటిషియన్ ల కంటే ఎక్కువ న్యాయధర్మాలకు కట్టుబడి ఉండేవారు, సేకులర్ ఆలోచనలు కలిగి ఉండేవారు. ఏడవ నిజాం హై కోర్ట్ ను నిర్మించి అందులో తొలి చీఫ్ జస్టిస్ గా ఒక హిందువును నియమించారు. నిజాం రైల్ వేస్ (N.S.R) ఆధ్వర్యంలో బస్ సర్విస్ కూడా ఆరంభించారు. ఆ రోజుల్లో ఆ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డెపార్ట్ మెంట్ కు తమ తల్లిగారైన బేగమ్ జూబ్రా పేరు పెట్టాలనుకున్నారు. కానీ వారి ధార్మిక సలహాదారులు ఇది మంచిది కాదని వారికి నచ్చచెప్పారు. చివరికి వారి తల్లి పేరు పెట్టకపోయినా అన్ని బస్సుల రిజిస్ట్రేషన్ నెంబర్ల లో ''z'' అనే అక్షరాని దాఖలు చేశారు. ఇప్పటికి కూడా అది కొనసాగుతూనే ఉంది. (తెలంగాణకు చెందిన ప్రతి బస్ నెంబర్ లో ''Z'' అను అక్షరాని ఇవాల్టికీ చూడగలరు)

నిజాం తన సొంత ఖర్చుల విషయంలో యెంతో జాగ్రత్తగా, తక్కువ ఖర్చు పెట్టేవారన్న విషయం వాస్తవమే , కానీ దాన్ని తీసుకొని వారు చాలా పిసినారి అని యెగతాళిగా మాట్లాడడం సారి కాదు. ఎందుకంటే వారు తమ సొంత విషయంలో ఇలా వ్యవహరించినా, ప్రజల కొరకు ఖర్చుపెట్టే విషయంలో వెనకడుగు

వేసే వారు కాదు. ఇటువంటి వారు తెలుసుకోవలసింది ఏమిటంటే ఆ నాడు భారత దేశమంతటా యెక్కడా లేని విధంగా నిజాం రైల్ వైస్ యొక్క తృతియ శ్రేణి (థర్డ్ క్లాస్) కంపార్టుమెంటు లో కూడా ఫ్యాన్ల సౌకర్యం ఉండేది . అలాగే భారత దేశంలో బ్రిటీష్ పరిపాలకులు బస్సులు నడపక ముందే నిజాం సంస్థానంలో ప్రజల కొరకు బస్సు రవాణా సంస్థ ఉండేది.

ఏదేమైనా నిజాం నేటి లీడర్లకన్నా చాలా సేకులర్ అని చెప్పడంలో ఎటువంటి సంకోచము లేదు. వారు ప్రజల సొమ్మును ధార్మిక ఆచారాలలో ఖర్చుపెట్టడం సరికాదు అని భావించేవారు. అందుకే ప్రభుత్వ సొమ్ము నుండి కాకుండా తమ సొంత డబ్బుతో పేద ముస్లింలకు ఆర్థిక సాయం చేసి వారిని హజ్ కు పంపేవారు. వారు తమ సొంత డబ్బుతో మక్కా మరియు మదీనాలో రిబాత్ (సత్రం) నిర్మించారు. హైదరాబాద్ నుండి హజ్ యాత్రకు వెళ్ళేవారి కొరకు రెండు రిబాత్ లు, 3 ఇళ్ళు, 17 దుకాణాలు తమ సొంత డబ్బుతో నిర్మించి ఆ దుకాణాల ఆదాయం రిబాత్ అవసరాలకు ఖర్చు చేసేలా ఏర్పాట్లు చేశారు.

డాక్టర్ లింగాల పాండురంగా రెడ్డి గారు ఆనాటి నిజాం దస్తావేజులను గవర్నమెంట్ ఆర్ఖైవ్స్ నుండి సేఖరించి ఈ పుస్తకాన్ని చాలా వివరంగా, ప్రామాణికంగా వ్రాసారు. ఆ దస్తావేజుల స్కాన్ పేజీలు కూడా పుస్తకం చివర్లో అందించారు. మొత్తం పుస్తకాన్ని ఇక్కడ అందించలేము. ఇన్‌షాల్లాహ్ త్వరలో దాని పీ.డీ.ఎఫ్ ఫైల్‌ను అందించేందుకు ప్రయత్నిస్తాము. చివర్లో సత్య అనువేషనలో డాక్టర్ లింగాల పాండురంగా రెడ్డి గారు చేసిన కృషికి వారిని అభినందించకపోవడం, వారికి కృతజ్ఞతలు తెలుపకపోవడం ధార్మిక పరంగానూ, నైతిక పరంగానూ సరికాదు. కేవలం ముస్లింలు కావడం వల్ల నిజాం పరిపాలకులను ద్వేషిస్తూ, వారిని అగౌరవపరిచే ప్రయత్నంలో మతోన్మాదులు చేస్తున్న ప్రయాసలకు చారిత్రక ఆధారాల సాయంతో అడ్డుగోడను నిర్మించి, వారిపై వెూపబడిన నిందలకు ధీటైన సమాధానమిచ్చి వాస్తవాన్ని ప్రపంచానికి బయలుపర్చినందుకు అందరి తరుపున ప్రత్యేకించి ముస్లిం సముదాయము తరపున వారికి కృతజ్ఞతాభివందనలు తెలియజేసు కుంటున్నాము.

మీరు ఏ విధంగానైతే ఇస్లాంను దేవుడు అల్లాహ్ వైపుకు తీసుకెళే మార్గముగా

*టీచర్: అబ్దుల్లా ! ఏంటి ఇవాళ కొత్త బట్టలు, కొత్త బ్యాగ్గూ, కొత్త బూట్లూ ? ఏంటి సంగంతి.*
*అబ్దుల్లాహ్: ఇవి కొత్తవి కాదు టీచర్, పాతవే తీసుకొని రెండు సంవత్సరాలకు పైనే అయింది. ఈ మధ్యనే వాటంతట అవే అలా కొత్తవిగా మారాయి.*
*టీచర్: ఏంట్రా కహానీలా? వాటంతట అవే కొత్తవిగా ఎలా మారిపోతాయి? హుం...*
*అబ్దుల్లాహ్: అదేంటి టీచర్ ! సృష్టికర్త ఎవ్వరూ లేరు. నీటిలో నిర్జీవ పదార్థం జీవంగా మారింది, అదే మెల్లగా చేపగా మారింది. ఆ చేప బైటికొచ్చి కోతిగా మారింది, కోతి మనిషిగా మారింది అని పాఠం చెప్పారు. అవన్నీ మారినపని డార్విన్ చెబితే నమ్మారు, మరి నా బ్యాగ్గులూ, బట్టలు మారాయి అంటే కహానీలంటున్నారు ???*

## ఇడ్గిగోండే జవాబు (2)

– సులేమాన్ అజ్మల్

భావిస్తారో అలాగే ఇతరులు అందురు, హిందువులు, జైన్లు, బుద్దిస్టు సిక్కులు మరియు ఇతర ధర్మాలను కూడా అలాగే చూస్తారా?

మరో మాటలో చెప్పాలంటే ఇస్లామేతర ధర్మాల గురించి మీ అభిప్రాయమేమిటి? అవి కూడా ఇస్లాంలానే దైవ ధర్మాలేనా? కాదా?

బిస్మిల్లాహ్, వ బిల్లహిత్ తౌఫీక్

ఇది చాలా కీలకమైన ప్రశ్న. ఎందరో మనోభావాలతో ముడిపడిఉన్న ప్రశ్న. అందుకే ఇటువంటి ప్రశ్న ఇతరులను అడిగితే వారు తడబాటుకు గురికావచ్చు, ఏమి సమాధానమివ్వాలో తెలియక సతమత మవ్వచ్చు. కానీ ఇస్లాం బోధనల పట్ల సరైన అవగాహన ఉన్న ఏ ముస్లిము ఈ ప్రశ్నకు సమాధానమివ్వడంలో ఎటువంటి తడబాటుకు గురికాడు.

దానికి కారణం ఏమిటంటే ఇస్లాం అనేది ఐదు పూట్ల నమాజు చేయడం, నెల రోజులు ఉపవాసము పాటించడం కాదు, ఇది ఇస్లాంలో ఒక అతి చిన్న భాగం. దేవుడు నేర్పిన ఒక సంపూర్ణ జీవన విధానానికి పెట్టిన పేరే ఇస్లాం. అందులో ఆచారాలు, ఆరాధనల కంటే మనిషి స్వభావము అతడి వ్యవహార విధానానికే ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఒక వ్యక్తి క్రమము తప్పకుండా నమాజులు చదివినా, ఉపవాసాలు పాఠించినా అతడు పొరుగువానికి తన మాటల ద్వారా/చేష్టల ద్వారా ఇబ్బంది కలిగిస్తే అతడి నమాజులు, ఉపవాసాలు అతడ్ని నరకము నుండి కాపాడలేవని ఇస్లాం బోధిస్తుంది. ఒక సోదరుడి మనస్సుకు దుఖం కలిగించడం కాబా (దైవాలము) ధ్వంసం చేయడంతో సమానమైన పాపము అని బోధిస్తుంది. ఖురాన్ లో ఆరు వేలకు పైగా వచనాలు ఉ ంటే అందులో దేవుడి ఆరాధనకు సంబంధించినవి ఎన్ని అని అడిగితే ఐదు వందలు కూడా లేవు. దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలన్నిటినీ పరంగా విభజిస్తే ఎనిమిది భాగాలుగా విభజించబడతాయి. అందులో దైవారాధనకు సంబంధించినవి ఎన్ని? అని ప్రశ్నిస్తే కేవలం ఒక్కటి అని సమాధానము లభిస్తుంది. మళీ ఆ ఆరాధనలకు సంబంధించిన బోధనలు, ఆదేశాలు పరిశీలించి చూస్తే అందులో నమాజు చదువుతున్న సమయంలో తల్లిదండ్రులు పిలిస్తే నమాజును సైతం విడిచి తల్లి సేవకు హాజరు కావాలని, సాటి మనిషి అనారోగ్యముతో ఉ ంటే నువ్వు నమాజుకు మసీదుకు రణక?రలేదు, అతడికి సేవచేసుకుంటూ అక్కడే వీలు చూసుకొని నమాజు చేసుకో అని, పేదవాడికి సదఖతుల్ ఫిత్ర్ (పండుగ రోజు పేదలకు ఇవ్వవలసిన విధిదానము) ఇవ్వనిదే పండుగ పూట నమాజుకు రావద్దని, హజ్ చేసేటప్పుడు కాబాలో అమర్చబడిన హజరే అస్వద్ అను రాయిని ముద్దాడి పునీతుడు కావాలని జనాన్ని తోసుకుంటూ వెళ్ళడం కన్నా ఎవ్వరికీ ఇబ్బంది కలుగకుండా దూరం నుండి దర్శనం చేసుకోవడం మిన్న అని, వందలకొద్ది

ఆదేశాలు మళ్ళీ సాటి మానవుల హక్కులకు సంబంధించినవే ఉంటాయి. చివరికి ఇవాళ ఉగ్రవాదానికి జిహాద్ అని పేరుపెట్టి ఇస్లాం గురించి దుష్ ప్రచారం చేస్తున్నవారు జిహాద్ అంటే ఏమిటి? దాని విధానము, దాని ఉద్దేశము ఏమిటి అనేది తెలుసుకోకపోయినా జిహాదుకు బయలుదేరేటప్పుడు ఇస్లాం వారికి ఇచ్చే 10 ఆదేశాలు ఏమిటో తెలుసు కుంటే చాలు, జిహాద్ కి ఉగ్రవాదానికి ఎటువంటి పొంతన లేదన్న విషయం తెలుస్తుంది.

ఏమైనప్పటికి, మానవత్వపు విలువలకు ప్రాధాన్యత ఇస్తూ మనిషికి దేవుడు నేర్పిన ఓ పరిపూర్ణ జీవన విధానం పేరే ఇస్లాం. ఆ ధర్మములో సమాజములో ఉండే ప్రతిఒక్కరితో అతడు ముస్లిమైనా, ముస్లిమేతరుడైనా, ఆప్తుడైనా, కాకపోయినా అతడితో ఎలా వ్యవహరించాలి? అతడు, అతడి ధర్మం/విశ్వాసం గురించి ఎటువంటి అభిప్రాయము కలిగిఉండాలి అనేది చాలా స్పష్టంగా తెలుపడం జరిగింది. అందుకే ఒక ముస్లింకు ఈ ప్రశ్నకు సమాధానము చాలా సులభం. దాని జవాబు కొరకు మెదడుకు మేత వేయనక్కరలేదు. ఇస్లాం ఏమి బోధిస్తుందో అది చెబితే చాలు.

ఇస్లాం ప్రకారం ఈ సృష్టికి మూలం అల్లాహ్. ఆయనే అందరినీ సృష్టించాడు, ఆయనే అందరినీ నడిపిస్తున్నాడు. అల్లాహ్ మానవుల నైతిక సంస్కరణ కొరకు, వారికి జుమార్గం చూపేందుకు ప్రతీ కాలం లోనూ, ప్రతీ ప్రాంతము లోనూ ప్రవక్తలను పంపించాడు. వారిపై తన పవిత్ర గ్రంధాలను ఆ ప్రాంతపు ప్రజల భాషలోనే అవతరింపజేశాడు. ఆది నుండి నేటి వరకు ఈ పరంపర కొనసాగుతూ వచ్చి అంతిమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో ఇది ముగుసింది. భారత దేశంలో వచ్చిన తొలి ప్రవక్త హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి మక్కా నగరంలో వచ్చిన అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు అందరూ ఒకే ధర్మాన్ని బోధించారు. ఒకే దేవుని ఆరాధన వైపుకు పిలుపునిచ్చారు. వారి వారి యుగానికి, వారి వారి ప్రాంతానికి అనుగుణంగా వారికివ్వబడిన ఆచరణలు, సంప్రదాయాలు వేరు వేరైనా ఏకదైవోపాసన మరియు ఇతర మౌలిక విషయాలు అందరికీ ఒక్కటే. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే అల్లాహ్ తరుపున ఒక ప్రవక్త వచ్చి సన్మార్గాన్ని చూపి, తన కర్తవ్యాన్ని నేర్వేర్చి వెళ్ళిపోయిన తరువాత కాలక్రమేణా వారిలో పరివర్తన వచ్చేసేది, షైతాన్ వారిని మెల్ల మెల్లగా దైవ ధర్మానికి దూరము చేసి, వారిలో విభేదాలను పుట్టంచి, తమ కోరికలకు దాసుల్ని చేసి వార్ని మళ్ళీ అదే అంధకారం లోకి నెట్టేసేవాడు. అల్లాహ్ వారిని మళ్ళీ సన్మార్గముపై నడిపించేందుకు మరో ప్రవక్తను పంపగా అందులో కొందరు మూఢులు వారిని తిరస్కరించేవారు, కొందరు వారిని విశ్వసించి తమ జీవితాలను చక్కబెట్టుకునేవారు. ఇలా రెండు వర్గాలుగా చీలిపోయిన తరువాత కొందరు పాత నిబంధనలనే అనుసరిస్తూ, మరి కొందరు కొత్త నిబంధనలను పాటిస్తూ సమాజంలో రెండు వేరు వేరు

సంప్రదాయాలు, విశ్వాసాలు, ఆచారాలు గల రెండు వర్గాల వారిగా, ఆ తరువాత మెల్ల మెల్లగా రెండు వేరు వేరు మతస్తులుగా పేరొందేవారు. ఈ రోజు మనం చూస్తున్న యూదులు మరియు క్రైస్తవులే దీనికి మంచి ఉపమానాలు. మూసా ప్రవక్తను ఇద్దరూ విశ్వసిస్తారు, కానీ ఆ తరువాత వచ్చిన ఈసా (ఏసు) ప్రవక్తను ఒకరు విశ్వసిస్తే మరొకరు వారిని ద్వేషించి వారిని చంపడానికి సిద్ధపడ్డారు. వీరు యూధులుగా పిలవబడ్డారు, వారు క్రైస్తవులుగా ప్రసిద్ధి చెందారు. కాలం గడిచేకొద్ది మళ్ళీ షైతాన్ ప్రేరేపణ వల్ల వారు ధర్మానికి దూరమై అధర్మ మార్గాన్ని అవలంభించి, వారికి నచ్చిన విధంగా కొత్త కొత్త సిద్ధాంతాలు, ఆచారాలు ప్రవేశపెట్టుకొని చివరికి వాళ్లలోనే విభేదాలు ఏర్పడి, కొందరు ప్రొటెస్టెంట్లుగా, కొందరు కాథలిక్‌లుగా, కొందరు అర్థోడాక్స్‌గా ఇలా వివిధ వర్గాలుగా చీలిపోయారు. కొందరు తాము ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని రుజువు చేయడానికి వారి గ్రంధాల వచనాలకు ఆయుక్తమైన విశ్లేషణలు ఇవ్వసాగారు, చివరికి గ్రంధంలో లేని విషయాలను అందులో చేర్చడానికి కూడా వెనుకాడలేదు. అందుకే ఇవాల్టికి కూడా వారి గ్రంధాలలో సవరణలు చేస్తూ ఉంటారు. పాత ఎడిషన్ లో ఒక వాక్యము ఉంటే కొత్త ఎడిషన్ లో అది మానవ కల్పితము అని తీసేస్తూ ఉంటారు. ఇలా ప్రస్తుతం ఉన్న బైబిల్ లో తొలగించబడిన వచనాల లిస్ట్ వికీపేడియాలో వివరంగా ఇవ్వబడింది. పాఠకులు ఈ లింక్ ద్వారా వాటిని చూడగలరు.

https://en.wikipedia.org/wiki List_of_Bible_verses_not_included_in_modern_translations

అలాగే ఈ వెబ్ సైట్ లో

NIV, NASV, NKJV, RSV, NRSV, NCV, LIV

అను ఏడు వివిధ బైబిల్ వార్షన్స్ లో ఏ వచనము ఎందులో ఉంది ఎందులో నుండి తొలగించబడింది అనే పూర్తి వివరాలు పట్టిక రూపంలో ఇవ్వబడ్డాయి.

http://www.av1611.org/biblevs.html

ఇవాల్టికి కూడా ఏ బైబిల్ వార్షన్ కరెక్టు ఏది కరెక్టు కాదు అని వారిలో వారికే విభేదాలు ఏర్పడి డిబేట్లు నిర్వహించుకొని, వీడియోలు తయారు చేసి యూట్యూబ్ లో అప్లోడ్ చేస్తుంటారు. (ఉదాహరణకు throw away the nkjv- new king james version; king james version vs new age bible versions; niv bible exposed; how thomas jefferson created his own bible -smithsonian మొదలగు వీడియొలు యూట్యూబ్ లో చూడగలరు).

ఈ నేపధ్యంలో మళ్ళీ వీరందరికి సన్మార్గము చూపేందుకు దేవుని తరుపునుండి ముహమ్మద్ ప్రవక్త రాగా కొందరు విశ్వసించి ముస్లింలుగా పిలవబడ్డారు, మిగిలినవారు అదే అవిశ్వాసపు ధ్రోనిని కొనసాగించారు.

సారాంశము ఏమిటంటే ఇస్లాం ప్రకారం మానవులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. హజ్రత్ ఆదమ్ మరియు హవ్వా అనే ఆది దంపతులనుండి ఉనికిలోకి వచ్చారు. ప్రవక్తలను విశ్వసించి దైవబాటన నడిచారు. కొందరు అభాగ్యులు షైతాన్ వలలో పడి

తమ ఇష్టానుసారంగా వాటిలో మార్పులు చేర్పులు చేసి అధర్మానికి పాలుపడ్డారు. ఇలా అందరికీ ఒకే దేవుని తరుపునుండి వచ్చిన వివిధ ప్రవక్తలు ఒకే సందేశాన్ని బోధించినా ప్రజలు కొన్నిటిని విశ్వసించి కొన్నిటిని విశ్వసించక వివిధ వర్గాలుగా చీలి ఆ తరువాత వివిధ మతస్తులుగా ఏర్పడ్డారు. దీన్నే దివ్య ఖురాన్ లో ఇలా చెప్పడం జరిగింది:

పూర్వం మానవులంతా ఒకే ఒక్క సమాజంగా ఉండేవారు. వారికి జుమార్గము చూపించి దానిపై నడిచేవారికి స్వర్గపు శుభవార్త వినిపించేందుకు, దాన్ని తిరస్కరించినవారికి నరక దండన గురించి హెచ్చరించేందుకు అల్లాహ్ వారి వద్దకు ప్రవక్తలను పంపించాడు. మానవులలో చోటుచేసుకున్న విభేదాలను పరిష్కరించడానికి ప్రవక్తల ద్వారా సత్యా గ్రంధాన్ని అవతరింపజేశాడు. కానీ ఆ గ్రంధము ఇవ్వబడిన వారు స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడా పరస్పర ద్వేషాల వల్ల తమ తమ మార్గాలను వేరుచేసుకున్నారు. ఇక విశ్వసించినవారికి మాత్రం అల్లాహ్ వారు విభేదింకుకున్న విషయాలలో సత్యాసత్యాలు ఏమిటో తెలియజేశాడు. అల్లాహ్ తాను తలుచుకున్నవారికి జుమార్గము వైపుకు మార్గదర్శకము చేస్తాడు. (అల్ బఖర: 2: 213)

అందుకే దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాకు ఇలా బోధించారు "గ్రంధ ప్రజలు (అంటే పూర్వ గ్రంధాలను, ప్రవక్తలను విశ్వసించేవారు) వారి పుస్తకాల నుండి మీకు ఏదైనా విషయాన్ని బోధిస్తే దాన్ని మీరు సత్యము అని ధృవీకరించనూ వద్దు, అసత్యము అని తిరస్కరించనూ వద్దు. దేవుడిని, దేవుని సమస్త ప్రవక్తలని మేము విశ్వసిస్తాము అని వారికి చెప్పండి. (అబూ దావూద్: 3644) మరో సంధార్భమున "మా పై (అనగా ముహమ్మద్ ప్రవక్త పై) దేవుడు అవతరింపజేసిన విషయాలన్నిటిని, మీ పై (అంటే మీరు అనుసరిస్తున్న ప్రవక్తలపై) దేవుడు అవతరింపజేసిన విషయాలన్నిటిని మేము విశ్వసిస్తున్నాము" అని చెప్పమని ఆదేశించారు. ఇలా ఆదేశించడానికి కారణం ఏమిటో తెలుసుకోవడం పెద్ద విషయమేమీ కాదు. కాల క్రమేణా గ్రంధాలలో మార్పులు జరగడం వల్ల, గ్రంధాలలో బోధించబడని కొన్ని విషయాలను సొంతగా ప్రతిపాదించుకోవడం వల్ల వారు చెబుతున్న విషయం అల్లాహ్ అవతరింప జేసినదా కాదా అన్నది కచ్చితంగా తెలియదు. అందుకే ఈ విషయంలో మేము ఒక కచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోయినా అల్లాహ్‌ను, వారి ప్రవక్తలను, వారిపై అవతరించిన దైవ గ్రంధాలను అన్నిటినీ విశ్వసితాము, ఎటువంటి తేడా లేకుండా అందరినీ ఒకే దృష్టితో చూస్తాము అని బదులివ్వమని ఆదేశించడమైనది.

కాబట్టి ముస్లింలు అన్ని గ్రంధ ప్రజల పట్ల ఇదే విశ్వాసము కలిగి ఉన్నారు, ఉంటారు. ఇక హిందువుల ధర్మము విషయానికొస్తే హిందూయిజం ఎక్స్ పర్ట్ శుభోమయ దాస్ ప్రకారం ఇది చాలా పురాతన ధర్మము, దాదాపు 5000 సంవత్సరాల క్రితం ఇది ఉనికిలోకి వచ్చిఉంటుందన్నది చరిత్రకారుల అంచనా.

కానీ ఈ ధర్మము దేవుని ప్రవక్తలు బోధించినదేనా కాదా అన్న విషయంలో ఎటువంటి స్పష్టతా లేదు. భారత దేశంలో హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం తదితర ప్రవక్తలెందరో వచ్చి ఇక్కడే బసచేసి, ఇక్కడి ప్రజలకు దైవ ధర్మాన్ని బోధించిన విషయంలో ఎటువంటి సంకోచము లేదు. కానీ వారికి, హిందువుల ధర్మానికి సంబంధం ఉందా లేదా అన్నది కచ్చితంగా తేల్చి చెప్పలేము. హిందువుల గ్రంధాలను చూస్తే వాటిలో మౌలిక విషయాలన్నీ దైవ ప్రవక్తలందరూ బోధించినవే కావడం విశేషం. ఉదాహరణకి హిందువుల గ్రంధాలను చూస్తే: ఆయన ఒక్కడు, ఆయన తప్ప మరొకడు లేడు (చందోగ్య ఉపన్నిషత్: 6:2:1); ఆయనకు తల్లిదండ్రులు లేరు. ఆయనకు ప్రభువు లేడు. (శ్వేతాశ్వేతరోపనిషత్ : 6:9); ఆయనకు సాటి సమాన రూపము ఏదీ లేదు. (శ్వేతాశ్వేతరో పనిషత్ : 4: 19); దేవుని రూపం ఇంద్రియాల పరిధిలో నిలువదు. కన్నులతో ఆయనను ఎవరూ చూడలేరు. (శ్వేతాశ్వేతరోపనిషత్ : 4: 20); దేవుడు ఒక్కడే, పండితులు ఆయన్ను వేరువేరు నామాలతో పిలిచారు. (ఋగ్వేదం: 1: 164: 46); "ఆ దేవుడిని తప్ప మరెవరినీ పూజించకండి. ఆయన మాత్రమే దేవుడు, ఆయన్నే స్తుతించండి" (ఋగ్వేదం: 8:1:1); సమస్త సృష్టిని సృష్టించినవానికే సకల స్తోత్రాలు. (ఋగ్వేదం:5: 1: 81); రాత్రింబవళ్ళ నియమాన్ని విధించినవాడు ఆయనే. దృష్టి రహిత సమస్త పదార్ధాలకు ఆయనే ప్రభువు. మహోన్నతుడైన ఈ సృష్టికర్తయే సూర్యచంద్రాదులను తమ తమ విధి నిర్వహణకై ఉనికిలోకి తెచ్చాడు. కార్యకారణ సంబంధంగా భూమ్యాకాశాల నిర్మాణం చేశాడు. వాతావరణాన్ని ఉనికిలోకి తెచ్చాడు. జ్ఞానజ్యోతిని అందించాడు. (ఋగ్వేదం: 10: 190: 2–3); ఆయనను పోలివారు ఎవరూ లేరు. (యజుర్వేదం: 32: 3); ఆయనకు శరీరము లేదు. ఆయన పరిశుద్ధుడు. (యజుర్వేదం: 40: 8); ఎవరైతే ప్రాకృతిక వస్తువులను (గాలి, నీరు..) పూజిస్తారో వారు చీకటిలో ప్రవేశిస్తారు. ఎవరైతే సంభూతి (సృష్టితాలు) ని పూజిస్తారో వారు మరింత అంధకారములో ప్రవేశిస్తారు. (యజుర్వేదం: 40: 9); ఎవరి బుద్ధినైతే భౌతిక వాంఛలు ఆవహిస్తాయో వారు చిల్లర దేవుళ్ళకు ఆత్మ సమర్పణ చేసుకుంటారు. ఇంకా స్వయం కల్పిత ఆరాధనా విధానాల ద్వారా ప్రత్యేక నియమాలను, నిబంధనలను అనుసరిస్తారు. (భగవద్గీత : 7: 20); ఎవడు శాస్త్రోక్తమగు విధిని విడిచిపెట్టి తన ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించునో అట్టివాడు పురుషార్ధ సిద్ధిని గాని సుఖమునుగాని ఉత్తమ గతియగు మోక్షమునుగాని పొందనేరడు. (భగవద్గీత: 16: 23); ఏది చెయ్యవచ్చు? ఏది చేయకూడదు అన్న కార్యాకార్య విచక్షణలో శాస్త్రమే నీకు ప్రమాణం! శాత్రప్రమాణంగా చెప్పబడినది ఏదో విశదంగా తెలుసుకో! అలా, శాత్రోక్తమైన కర్మలనే ఆచరించి కార్యాకార్యములు తెలిసి ఉత్తమగతిని పొందు. (భగవద్గీత 16: 24)

ప్రవక్తలందరూ సమగ్రంగా భోధించింది ఇవే కదా. ఆశ్చర్యమేమిటంటే ఒక వ్యక్తి ముస్లిం కావాలంటే దేవుడు ఒక్కడే, ముహమ్మద్ దేవుని

ప్రవక్త అని విశ్వసించాలి. ఈ రెండు విషయాలు హిందువుల గ్రంధాలలోనూ బోధించబడ్డాయి. హిందువుల బ్రహ్మ సూత్రం చూసినట్లైతే "ఏకం బ్రాంహం ద్వితీయ నాస్తి నేహ్న నాస్తి కించన్" (దేవుడు ఒక్కడే, రెండవ వాడు లేడు, అసలు లేడు, అసలు లేడు, కొంచెం కూడా లేడు) అని ఉంటుంది. అలాగే భవిష్య పురాణంలో అంతిమ యుగములో రాబోయే ముహమ్మద్ ప్రవక్త గారి ప్రస్తావన వారి పేరుతో సహా ఉంది. (భవిష్య పురాణం: ప్రతిసర్గం: 3:3:5–8) ఈ వాస్తవాన్ని ప్రముఖ హైందవ పండితులు శ్రీ శ్రీ రవిశంకర్ గారు కూడా తమ వీడియో లో ధృవీకరించారు. ఈ వీడియోను మా ఫేస్ బుక్ పేజ్

facebook.com/idarashrafululoom

లో చూడగలరు. ఇక్కడ కేవలం ప్రవక్తలు బోధించిన విషయాలు మరియు హైందవ మత గ్రంధాలు తెలిపే విషయాలలోని కొన్ని మౌలిక విషయాలలో ఉన్న సమాంతర విషయాలను మాత్రమే ప్రస్తావించాము. ఇవేకాక ఇంకా ఎన్నో సమాంతర విషయాలు వున్నాయి, అవసరమైనప్పుడు వాటిని కూడా ప్రస్తావిస్తాము. ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి ఎన్నో సమాంతర విషయాలు ఉన్నప్పటికీ కొన్ని విషయాలలో బేధాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ప్రవక్తల బోధనలో తక్కువ జాతివారు, గొప్పజాతివారు అనే విభజన లేదు. తక్కువ జాతివారు ఆరాధనా మందిరాలకు దూరంగా ఉండాలనే ఆదేశాలు లేవు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధంగా సెలవిచ్చారు: "ఇన్న రబ్బకుమ్ వాహిద్" మీ అందరి దేవుడు ఒక్కడే, "ఇన్న అబాకుమ్ వాహిద్" మీ తండ్రి ఒక్కడే (ఆదమ్ అలైహిస్సలాం) "లా పజ్ల లి అరబియ్యిన్ అలా ఆజమియ్యిన్ వలా లి ఆజమియ్యిన్ అలా అరబియ్యున్" ఒక అరబియ్యుడికి అరబేతరుడిపై ఒక అరబేతరుడికి అరబీయుడిపై ఎటువంటి ఘనత లేదు, "వ లా లి అహ్మర అలల్ అస్వద్ వ లా లి అస్వద అలల్ అహ్మర్" తెల్లవాడికి నల్లవాడిపై, నల్లవాడికి తెల్లవాడిపై ఎటువంటి ఘనత లేదు. మీలో భయభక్తులు కలవారే అల్లాహ్ వద్ద ప్రీతిపాత్రులు. దీనికి వ్యతిరేకంగా మనూస్మృతి: 4: 81–82 లో ఒక బ్రాహ్మణుడు షుద్రునికి (తక్కువ జాతి వారికి) సలహా ఇవ్వకూడదు, తను తిని మిగిల్చిన భోజనాన్ని కూడా అతడికి ఇవ్వకూడదు, దేవుడికి పెట్టిన నైవేద్యము కూడా అతడికి పెట్టకూడదు, అతడికి వేదాల జ్ఞానము కూడా నేర్పించకూడదు. ఒక వేళ ఎవరైనా వారికి వేదాలు బోధిస్తే అతనితోపాటు అసంవ్రిత అను నరకములో వేయబడతాడు అని ఉంది. ఇది ప్రవక్తల బోధన ముమ్మాటికీ కాదు. అందుకే హైందవ ధర్మము గురించి ముస్లిం విద్వాంసులు ఇదే అంటారు "లా నుసద్దికు వాలా నుకజ్జిబు" అది దైవ ధర్మము అని చెప్పము కాదని కూడా అనలేము. అల్లాహ్ పంపించిన ప్రవక్తలను, వారి ద్వారా మానవాళికి అందించిన గ్రంధాలన్నిటినీ విశ్వసితాము.

చివరగా ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించి జవాబును ముగిస్తాను.

# ముఖ్య గమనిక:

ఇస్లాం ధర్మము ముస్లింలకు మూడు విషయాలు నేర్పింది.

సమాజంలో అందరి పట్ల సోదరభావము కలిగి ఉండడం. ప్రతి ఒక్కరినీ అతడు ముస్లిమైనా, ముస్లిమేతరుడైనా గౌరవించడం. ఏ ధర్మాన్ని, ధర్మ ఆచారాలని కించపరచకుండా వారి మనోభావాలను గౌరవించడం.

**సోదరభావము:**

**యా అయ్యుహన్నాస్ ఇన్నా ఖలక్నాకుమ్ మిన్ జకరివ్ వ ఉన్సా**

ఓ మానవులారా ! మిమల్ని మేము ఒకే దంపతుల నుండి పుట్టించాము. (అంటే ఈ ప్రపంచములోని ప్రతి ఒక్కరూ పరస్పరం సోదరులు, ఒకే కుటుంబానికి చెందినవారు.)

మానవుల మధ్య ఎటువంటి బేధభావాలు ఉండకూడదని ప్రవక్త మహనీయులు బోధించిన మాటలను వెనకటి పేజీలో మీరు చదివారు.

**అందరికీ సమాన గౌరవం:**

"మీ ముందు నుండి శవాన్ని తీసుకువెళుతుంటే మీరు లేచి నిలబడండి. అది మిమ్మల్ని దాటి వెళ్ళిపోయేంతవరకు మీరు అలాగే ఉండండి." అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకసారి తమ శిష్యులకు ఉపదేశించారు. ఒక సారి వారి ముందు నుండి జనాజాను తీసుకెళుతుండగా ప్రవక్త గారి లేచి నిలబడ్డారు. అది చూసి వారి శిష్యులు ఓ దైవ ప్రవక్తా ! ఇది ముస్లిం వ్యక్తి శవముకాదు అని అన్నారు. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు "అయితే ఏంటి ! అతడు మనిషి కాడా?" అని వార్ని ప్రశ్నించి మానవులు ఎవ్వరైనా అందరినీ గౌరవించాలని, ముస్లిములు ముస్లిమేతరులు అనే బేధ భావము ఉండకూడదని వారికి హితబోధ చేశారు.

ఇతర ధర్మాలను వారి ఆచారాలను కించపరచానికి దూరంగా ఉండడం:

అల్లాహ్ తఆలా దివ్య ఖుర్ఆన్ లో ఈ విధంగా ఆదేశిస్తున్నారు:

**లా తసుబ్బుల్లజీన యద్ఊన మిన్ దూనిల్లాహ్**

*అల్లాహ్‌ను వీడి వారు వేటినైతే ఆరాధిస్తున్నా రో (విగ్రహాలు, చెట్లు వగైరా) వాటిని మీరు దూషించకండి.*

ఎందుకంటే అలా చేయడం వల్ల వారి మనోభావాలు దెబ్బతింటాయి. వారు అజ్ఞానముతో మీ ధర్మాన్ని దూషిస్తారు. అలా మతకలహాలు, ఘర్షణలు ఏర్పడి శాంతి భద్రతలు దెబ్బతిని భూమిలో ఫసాద్ (కల్లోలం) సంభవిస్తుంది.

**ఇన్నల్లాహ లా యుహిబబుల్ ఫసాద్**

అల్లాహ్ కల్లోలాన్ని ఏమాత్రం ఇష్టపడడు.

*సాక్షీ 24/9/2015 పత్రికలో "అవసరమే ఆచారం" అంటూ ఓ వ్యాసం ప్రచురితమైంది.*

# బుర్ఖా ఇందుకేనా ???

*అందులో భారత దేశంలోని వివిధ ఆచారలకు మూలాలు తెలియజేస్తూ ముస్లిం మహిళలు ధరించే బుర్ఖా వెనుక ఉన్న మూల కారణమే మిటో తెలియజేశారు. ముందు వారి వ్యాసాన్ని చదవండి, ఆ తరువాత అందులోని తప్పొప్పుల గురించి ముస్లిం విద్వాంసుల సమీక్షను ఆలకించండి.*

### అవసరమే ఆచారం..

భారతదేశంలో ఉన్నన్ని ఆచార సంప్రదాయాలు మరెక్కడా ఉండకపోవచ్చు. ఒక్కొక్క మతానికి వివిధ రకాల ఆచారాలున్నాయి. అవి ఎందుకు, ఎప్పటి నుంచి పాటిస్తున్నామో కూడా చాలామందికి తెలీదు. అలాంటి వాటిలో కొన్నింటికి మూలాలు ఇవే..

*(ముందుగా హిందువులు తాంబూళాలు ఎందుకు ఇచ్చి పుచ్చుకుంటారో వ్రాసి ఆ తరువాత బుర్ఖా గురించి ఈ విధంగా వ్రాశారు.)*

### ముస్లిం మగువల బుర్ఖా?..

అన్ని దేశాల ముస్లిం మహిళలు బుర్ఖా? వేసుకుంటారు. అసలు వీటికి కారణం. పూర్వం ఎడారి దేశాల్లో భర్తలతో పాటు వారి భార్యలు కూడా సుదూర దేశాలకు ప్రయాణం చేసేవారట. ఆ దారిలో కొందరు దుండగులు భర్తలకు కొట్టి మహిళలపై లైంగిక దాడికి పాల్పడేవారట. అప్పటి నుంచి రక్షణ కోసం ఆడవాళ్లు నల్ల బుర్ఖా వేసుకుంటే చీకట్లో ఎవరికీ కనపడరనే ఆలోచన. అప్పటి నుంచి మగవారు తెల్ల వస్త్రాలు, మహిళలు నల్లబుర్ఖా? వేసుకునేవారు. ఆ అలవాటే సంప్రదాయంగా మారింది.

*(ఈ వ్యాసాన్ని ఈ క్రింది అడ్రస్ పై మీరు నెట్‌లో చూడగలరు.)*

http://www.sakshi.com/news/family/need-of-customs-278336

### అజ్ఞానమే అధికం:

మొదటి విషయం ఏమిటంటే ఈ వ్యాసంలో రచయిత తన అజ్ఞానాన్ని ప్రదర్శించాడని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఈ వ్యాసం చదివిన ప్రతి ఒక్కరూ దీన్ని అర్థం చేసుకుంటారు. ఒక ధర్మానికి సంబంధించిన ఓ ఆచారాన్ని ఎందుకు పాటిస్తారు అని తెలుసుకోవాలంటే ఆ ధర్మాన్ని పరిశీలించి చదవాలి లేదా ఆ ధర్మ విద్వాంసులని అడిగి తెలుసుకోవాలి. అంతే కాని ఇలాంటి కాకమ్మ కబుర్ల పై ఆధారపడకూడదు అనే కనీస జ్ఞానము కూడా ఆయనకు లేదని దీని ద్వారా ఆయన నిరూపించుకున్నాడు.

### ధార్మికే ఆచారాలు, ఇతరే ఆచారాల మధ్య తేడా:

రెండవ విషయం ఏమిటంటే మత ఆచారాలకి ఇతర ఆచారాలకి మధ్య వ్యత్యాసము కూడా ఈయన గ్రహించలేదు.ఒక వంశం వారు, ఒక కుటుంబం వారు, ఒక దేశానికి చెందినవారు ఆచరించే వివిధ ఆచారాలకు మూలాలు ఏమైనా ఒక మతాచారానికి మూలము ఆ మత ఆదేశమే మూల కారణం అని గ్రహించలేదు. అందుకే

## సోషియో:

ఇలాంటి కాకి కబుర్లు వ్రాసి "ఆడవాళ్లు నల్ల బుర్ఖా వేసుకుంటే చీకట్లో ఎవరికీ కనపడరనే **ఆలోచన**" అంటూ బుర్ఖా ధరించడం వెనుక బలమైన కారణమేమీ లేదు, వారు ఆనాడు అలా బ్రమించబట్టి బుర్ఖా ధరించారు, అలా ధరించి తిరగాల్సిన అవసరము లేదు అన్నట్లు ఇమేజ్ ప్రజల్లో తెచ్చేందుకు విఫలప్రయత్నం చేశారు.

### బుర్ఖా ధరించడానికి అసలు కారణం అల్లాహ్ ఆదేశం:

సమాజములో పాతివ్రత్యాన్ని, పవిత్రత, మనుషులకు–జెంతువులకు మధ్య వ్యత్యాసమైన "సిగ్గూ" "బిడియము"లను అంతరించి పోకుండా కాపాడేందుకు సర్వ జ్ఞాని అయిన అల్లాహ్ ప్రతిపాదించిన పర్దా సిస్టంలో ఒక భాగము స్త్రీల బుర్ఖా ధరించడం.

స్త్రీ, పురుషుల మధ్య ప్రత్యేక ఆకర్షణ ఉంటుంది. స్త్రీలను పురుషులు చూసినా, పురుషులను స్త్రీలు చూసినా వారి హృదయాలలో చెడు ఆలోచనలు జన్మిస్తాయి. మాకు అలాంటి ఆలోచనలు రావు అని ముసలివాళ్ళు కూడా అనలేరు. ఒకవేళ ఎవరైనా అంటే అది పచ్చి అబద్ధం. ఇది జగమెరిగిన సత్యం. ఇలా ఒకరినొకరు చూసుకున్న తరువాత మనసులో జన్మించే కోరికలే సమాజ వినాశనానికి కారణం. దీన్ని వివరించి చెప్పనక్కరలేదు. ఇవాళ ఎక్కువ శాతం మన సమాజంలో జరుకుతున్న అన్ని అనర్థాలకు ఇదే ప్రముఖ కారణం. అందుకే ప్రధాన మత గ్రంధాలన్నిటిలో దీన్ని నియంత్రించాలని ఆదేశాలు మనకు కనబడతాయి.

*"కామము, క్రోధము, లోభము అను ఈ మూడును మూడు విధములగు నరక ద్వారములు. ఇవి జీవునకు నాశనము కలుగజేయును. కాబట్టి ఈ మూడిటిని విడనాడ వలెను"* అని బగవద్గీత 16: 21 ని పరిశిలిస్తే నరకానికి తీసుకెళ్ళే మూడూ ద్వారాలు ఉండగా అందులో ముందుగా కామమును పేర్కొన్నారంటే అది మిగిలిన రెండు ద్వారాల కన్నా తీవ్రమైనది, భయంకరమైనది, మూడిలో ఎక్కువగా భయపడవలసినది అని అర్థమౌతుంది. దివ్య ఖుర్ఆన్ 3: 14 ను చూసినట్లైతే అక్కడ కూడా ముందు కామము గురించే ప్రస్థావన లభిస్తుంది.

కామము, దాని భయానక పరిణామాల నుండి సమాజాన్ని రక్షించడానికే ఇస్లాంలో పర్దా సిస్టం ప్రతిపాదించబడింది.

అందులో భాగంగా ముందు పురుషులకు ఇలా ఆదేశించడం జరిగింది:

*"విశ్వసించిన పురుషులతో వారి చూపులను క్రిందికి పెట్టుకోమని, తమ మర్మాంగములను కాపాడుకోమని ఓ ప్రవక్తా ! నీవు ఆదేశించు. (ఖురాన్ 24: 30)* ఆ తరువాత స్త్రీలకు ఈ విధంగా ఆదేశించడం జరిగింది: మరియు విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని, వారి మర్మాంగములను కాపాడుకోమని చెప్పు. వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు. వారిని తమ ఖిమార్ (అంటే తల పై కప్పుకునే ఓడ్నీ) ని రొమ్ముల పై వరకు కప్పుకోమని చెప్పు. వారు తమ

*అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్తల తండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తకు మరో భార్య నుండి కలిగిన కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరుల కుమారులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ తోటి స్త్రీలకు, తమ బానిస స్త్రీలకు, పురుషాంగాలు తీసేసిన బానిస పురుషులకు, స్త్రీల గుప్తఅంగాల గురించి తెలియని చిన్న పిల్లలకు తప్ప ఎవరి ముందు తమ అలంకరణను బయటపెట్టరాదని చెప్పు. కనబడకుండ ఉన్న తమ అలంకరణ తెలియబడేటట్లుగా వారు తమ పాదాలను నేలపై కొడుతూ నడవకూడదని చెప్పు" (ఖురాన్ 24: 31)*

ఇవి ఇంట్లో ఒక స్త్రీ పాటించవలసిన ఆదేశాలు. ఇంట్లో కూడా వారు పరాయ పురుషులను చూడకూడదు, తల నుండి రొమ్ములపై వరకు ఓడ్నీ కప్పుకొని ఉండాలి, వారి అలంకారము చిన్నపిల్లలు, స్త్రీలు, తన తోబుట్టువులు, తమ తండ్రి, అత్తా–మావలకి, తమ భర్తకి తప్ప ఇంట్లో ఉండే మరిది, బాబాయి, మామయ్య పిల్లలు వీరెవ్వరికి కూడా వారి అలంకణ చూపించకూడదు. ఇక్కడ అలంకరణ అంటే వారి ముఖము, వారు ధరించిన వస్త్రాలు, ఆభరణాలు. వారి శరీర అవయవాలు కాదు.

ఇదే ఆదేశాన్ని మరోచోట ఇలా ఇవ్వడం జరిగింది: "వారు తమ తండ్రుల, తమ కుమారుల, తమ తోబుట్టువుల, తమ తోబుట్టువుల కుమారుల, తమ తోటి స్త్రీల, తమ బానిస స్త్రీల యెదుట వస్తే ఎలాంటి దోషము లేదు. ఓ స్త్రీలారా ! మీరు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ చూస్తున్నాడు. (ఖుర్ఆన్ 33: 55)

ఒకవేళ అత్యవసరి పరిస్థితుల్లో పరాయ వాళ్ళతో మాట్లాడాల్సివస్తే ఈ విధానాన్ని అవలంభించాలి: ఏదైనా అడగవలసి వచ్చినప్పుడు వారితో తెరచాటునుండి అడగండి. ఇది మీ హృదయాలనూ, వారి హృదయాలనూ నిర్మలంగా ఉంచుతుంది. (ఖురాన్ 33:53)

అలా అత్యవనరి వరిస్థితులలో మాట్లాడేటప్పుడు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి: మీరు దైవభీతి గలవారైతే మీరు మెత్తని స్వరముతో మాట్లాడకండీ. ఎందుకంటే వయ్యారంగా మెత్తటి స్వరముతో మాట్లాడడం వల్ల కలుషిత హృదయము కలవారికి దుర్బుద్ధి కలుగవచ్చు. కాబట్టి మీరు స్పష్టంగా సూటిగా మాట్లాడండి. (ఖురాన్ 33: 32)

అలాగే ఈ ఆదేశాన్ని కూడా పాటించాలి: మీరు ఇంట్లోనే ఉండండి. అజ్ఞానకాలంలో అలంకరణను ప్రదర్శిస్తూ తిరిగినట్టు బైట తిరగకండి. (ఖురాన్ 33: 33)

ఒక వేళ ఏదైనా పనిపడి బయిటికి వెళ్ళాల్సి వస్తే ఈ ఆదేశాలను అతిక్రమించకూడదు: ఓ ప్రవక్తా ! నీ భార్యలతో, నీ కుమార్తెలతో మరియు విశ్వసించిన స్త్రీలతో తమ జిల్బాబ్ లను తమ మీద పూర్తిగా కప్పుకోమని చెప్పు.

ఈ వచనములో అల్లాహ్ తఆలా స్త్రీలు అనివార్య పరిస్థితిలో తమ ఇండ్ల నుండి బైటికొచ్చేటప్పుడు తమ తలపై నుండి

పాదాలవరకు ముఖముతోసహా జిల్‌బాబ్‌ను కప్పుకొని నడవడానికి వీలుగా ఒక కంటిని తెరిచి ఉంచాలని ఈ వచనములో అదేశించారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి శిష్యులు హాజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్‌హు గారు తెలియజేశారు. (ఇబ్నె కసీర్)

ఈ వచనములో జలాబీబ్ అనే పదం వాడబడింది. బలాబీబ్ "బిల్‌బాబ్" యొక్క బహువచనం. జిల్‌బాబ్ అంటే ఇంట్లో ధరించే ఓడ్నీ కాకుండా దానిపై నుండి పూర్తి శరీరాన్ని కప్పడానికి ఉపయోగించే దుప్పటిని. ఆ కాలంలో బుర్ఖాలు లాంటి రెడీ మేడ్ వస్త్రాలు లభించేవికావు. ఒక పెద్ద దుప్పటితో తమ శరీరమంతటినీ కప్పుకునేవారు. ఒక కంటితో దారి చూడడానికి కొంత సాను ఉంచుకునేవారు. ఇవాళ స్త్రీలు తమ సౌలభ్యం కోసం పై నుండి క్రింద వరకు కప్పేసేలా ఓ వస్త్రాన్ని కుట్టుకున్నారు. దానికి బుర్ఖా అని పేరు పెట్టారు.

తరచు బైటికి వస్తూపోయే పురుషులకు ఈ ఆదేశాలు ఇవ్వబడ్డాయి:

హాజ్రత్ అలీ రజియల్లాహు అన్‌హు గారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విధంగా హితబోధ చేశారు "ఓ అలీ ! ఎవరైనా స్త్రీ పై నీ చూపు పడితే వెంటనే చూపులను క్రిందకి మలుచుకో. మళ్ళీ ఆమెవైపు చూడాలని అనుకోకు. ఎందుకంటే మొదటిసారి అనుకోకుండా వారిపై కన్ను పడింది. దాన్ని అల్లాహ్ మన్నిస్తాడు. కాని రెండవసారి ఉద్దేశపూరకంగా వారిని చూస్తే అల్లాహ్ నిన్ను (ప్రళయదినాన) నిలదీస్తాడు. (ముస్లిం)

అలాగే స్నేహితుల, సన్నిహితుల ఇళ్ళకు వెళ్ళేటప్పుడు ఈ ఆదేశాలను పాటించాలి:

*ఓ విస్వాసులారా ! మీ ఇండ్లు తప్ప, ఇతరులిండ్లలోకి వారి అనుమతిలేకుండా మరియు ఆ ఇంటి వారికి సలాం చేయకుండా ప్రవేశించకండి. ఈ పద్ధతే మీకు అతి ఉత్తమమైనది. (ఖురాన్: 24: 27)*

*ఒకవేళ మీకు ఆ ఇంట్లో ఎవ్వరూ కనబడకపోయినా మీకు అనుమతి ఇవ్వబడనంతవరకు మీరు అందులోకి ప్రవేశించకండి. అలాగే ఒక వేళ (ఏదైనా కారణం వల్ల మిమల్ని అనుమతించకుండా) ఇప్పుడు కుదరదు వెళ్ళిపోండి అని మీతో అంటే మీరు తిరిగి వెళ్ళిపోండి. ఇదే మీ కొరకు శ్రేష్ఠమైన పద్ధతి. (ఖురాన్ 24 : 28)*

ఎవరి ఇంట్లోనైనా ఆడవాళ్ళు ఎవరోఒకరు తప్పకుండా ఉంటారు. వారు తమ పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు మీరు ఇలా అనుమతి కోరకుండా ప్రవేశిస్తే వారిపై మీ చూపు పడొచ్చు లేదా మీపై వారి చూపు పడొచ్చు. అదే అనుమతి కోరినట్లయితే ఆ ఇంట్లో స్త్రీలకు కొంచం లోపల సర్దుకునే అవకాశం ఉంటుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎవరింటికి వెళ్ళినా ముందు సలాం చేసి ఇంటి తలుపు ముందు నిలబడకుండా ఒక ప్రక్కకు నిలబడి అనుమతి కోరేవారు. మూడు సార్లు అనుమతి కోరినా లోపల నుండి జవాబు రాకపోతే వెన్నకి తిరిగి వెళ్ళిపోయేవారు. ఎవరైనా తోడుంటే నాతోపాటు ఫలానా మనిషి కూడా ఉన్నారు,

వార్ని కూడా తీసుకు రావచ్చా? అని తోటివారి గురించి ప్రత్యే అనుమతి తీసుకునేవారు. (బుఖారీ)

ఒకవేళ ఇల్లు నిర్మానుష్యంగా ఉంటే, అందులో ప్రవేసించడానికి అనుమతి అక్కరలేదు. (ఖురాన్ 24: 28)

ఈ ఆదేశాలన్నిటిని చూశాక ఆ వ్యాస రచయిత వ్రాసింది ముమ్మాటికీ అబద్ధమని తెలుస్తోంది. అలాగే వారు బుర్ఖా వేసుకోవడం వేస్టనట్లు ఇంప్రషన్ తేవడానికి ఏదైతే వ్రాశారో అది ఏమాత్రము నరికాదు. ఇస్లాం ప్రతిపాదించిన పర్దా సిస్టం ఎలాంటిదో మీరు చూశారు, దీనిపై సరిగ్గా అమలు చేస్తే ఎలాంటి ఫలితాలు ఉంటాయెా అందరూ ఊహించుకోవచ్చు. ఈ సిస్టం మన సమాజంలో లోపించడం వల్లే అన్ని వర్గాల వారు చివరికి పేరుకు ముస్లిలని పిలవబడేవారు కూడా సతమతమౌతున్నారు. దీన్ని సరిగ్గా ఫాలో అయితే పోలిస్టేషన్‌లలో ప్రతిరోజు నమోదు అవుతున్న సగం కేసులు తగ్గిపోతాయి. అమ్మాయి లేచిపోయింది, మోసం చేసి వదిలేశాడు, తీసుకెళ్ళి బలాత్కారం చేశాడు అని పత్రికలలో రావడం, ధర్నాలు, నిరసనలు చేస్తూ తిరగడం ఉండదు. అలా కాకుండా పాజిటివ్, నెగిటివ్ పోల్స్‌ను కలిపి నిర్భయ చట్టం, షీ టీమ్ అంటు కొత్త చట్టాలు ఎన్ని చేసుకున్నా షాట్ వస్తూనే ఉంటుంది, నిప్పు రగులుతూనే ఉంటుంది. ఇంకా నమ్మకం రాలేదంటే ఇస్లామీయ దేశాలు మరియు ఇతర దేశాలలో ప్రతీ రోజు నమోదు అవుతున్న కేసుల నిష్పత్తిని పోల్చి చూడండి.

## బాదం-ఔషధం

రోజుకు నాలుగైదు పలుకులను తింటే కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. వీటిని నేరుగా తినొచ్చు లేక ఏదైనా వంటకంలో వేసుకోవచ్చు. వీటితో అందం, ఆరోగ్యం రెండూ మీ సొంతం.

రోజూ గుప్పెడు బాదం పలుకులను తింటే శరీరానికి కావాల్సిన మినరల్స్, ప్రొటీన్స్, ఫైబర్, విటమిన్స్ అందుతాయి. అందులో ఉండే మెగ్నీషియం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. ఆల్మండ్స్‌లో షుగర్ తక్కువగా ఉంటుంది కాబట్టి మధుమేహంతో బాధపడే వారు వీటిని స్వేఛ్ఛగా తినొచ్చు. అలాగే ఇవి శరీరంలోని కొవ్వును తగ్గించి బరువును అదుపులో ఉంచుతాయి. రాత్రి పడుకునే ముందు 6-8 బాదం పలుకులను నీళ్లలో కానీ పాలలో కానీ నానబెట్టాలి. ఉదయం లేచాక వాటిపై ఉండే పొట్టును తీసేసి తింటే చాలు. ఏ రకమైన వ్యాధులు మీ చెంతకు రాకుండా ఉంటాయి.

## జుట్టు సౌందర్యం:

బాదం నూనె జుట్టుకు సంబంధించిన అన్ని సమస్యలను దూరం చేస్తుంది. జుట్టు రాలడాన్ని మాత్రమే తగ్గించకుండా చుండ్రు, తెల్ల వెంట్రుకల బారి నుంచి కూడా కాపాడుతుంది. ఈ నూనె జుట్టును ఆరోగ్యంగా ఉంచుతూ నిగనిగలాడేలా చేస్తాయి.

చిట్కా: తలస్నానం చేసే రెండు గంటల ముందు ఈ చిట్కాను పాటించాలి. మూడు టేబుల్ స్పూన్ల బాదం నూనెలో రెండు టేబుల్ స్పూన్ల ఆముదం కలిపి కొద్దిగా వేడి చేయాలి. ఆ గోరువెచ్చని మిశ్రమంతో మాడుపై 10 నిమిషాల పాటు మర్దన చేయాలి. తర్వాత వేడినీళ్లలో ముంచిన టవల్‌ను తలకు కట్టుకొని రెండు గంటలు ఆగి చల్లటి నీటితో తలస్నానం చేస్తే సరి. అన్ని రకాల జుట్టు సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది.

చర్మ కాంతి: బాదం నూనె లేక బాదంతో తయారు చేసిన మాయిశ్చరైజర్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. బాదం నూనెలో ఉండే ఒలీన్ గ్లిజరైడ్, లినోలిక్ యాసిడ్ ముఖంపై మొటిమలు, నల్లమచ్చలను రాకుండా సంరక్షిస్తాయి. ఇందులో ఉండే విటమిన్-ఇ చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. చిన్న పిల్లలకు బాదం నూనెతో బాడీ మసాజ్ చేస్తే కండరాలకు బలం, చర్మానికి మృదుత్వం వస్తుంది.

చిట్కా: పావుకప్పు బాదం పౌడర్ (ముక్కలుగా చేసి మిక్సీలో వేసి పొడి చేసు కోవా లి) లో పావుకప్పు బ్రౌన్ షుగర్ వేయాలి. అందులో తేనె, బాదం నూనె కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ మిశ్రమంతో రోజుకు రెండుసార్లు ముఖాన్ని స్క్రబ్ చేసుకుంటే రెండు వారాల్లోనే మంచి ఫలితం కనిపిస్తుంది.

## దగ్గును పోగొట్టడమెలా?

గొంతులో కఫదోష ప్రకోపంతో కలిగే 'దగ్గు'ను ఆయుర్వేదంలో కాసరోగం అని పిలుస్తారు. ఆధునిక వైద్యులు దీనినే 'కాఫ్' అంటారు. వాత, పిత్త, శ్లేష్మ దోషాల వల్ల దగ్గు వస్తుంది. దగ్గుకు ఏ చికిత్స చేయించకుండా అలాగే వదిలేస్తే దీర్ఘకాల వ్యాధిగా మారి ఊపిరితిత్తుల క్షయ వ్యాధిగా రూపాంతరం చెందుతుంది. ముఖ్యంగా దగ్గు మూడు రకాలుగా వస్తుంది. కఫంతో పాటు వచ్చే దగ్గు, కఫం లేకుండా వచ్చే దగ్గు, కఫం, రక్తంతో పాటు కలిసి వచ్చే దగ్గు. ప్రమాదాల్లో కంఠ భాగంలో కలిగే గాయాల వల్ల కూడా రక్తంతో కలిసి కఫం వస్తుంది. దీన్ని తీవ్ర స్థితిగా గుర్తించాలి. కఫం లేని దగ్గులన్నింటికీ పాలు, నెయ్యి ఎక్కువగా వాడటం ఉత్తమ చికిత్స.

## సులభ చికిత్సలు

ఒక టీస్పూన్ అతి మధుర చూర్ణాన్ని ఒక టీస్పూన్ తేనె లేదా ఒక టీస్పూన్ పంచదారతో కలిపి తింటే కఫం పడిపోయి దగ్గు తగ్గుతుంది.

అరగ్రాము మిరియాల చూర్ణం, నెయ్యి, చక్కెర, తేనె కలిపి తింటే చాలా మంచిది.

ఖర్జూరం, మిరియాలు, విడంగాలు, పిప్పళ్లు, తేనె సమభాగాలుగా కలిపి తీసుకోవాలి.

పిప్పళ్లు, అల్లం, తుంగముస్తలు, పసుపు, కరక్కాయి సమభాగాలుగా తీసుకొని చూర్ణం చేయాలి. దానికి తేనె లేదా పంచదార కలిపి పేస్టు చేసి తినాలి.

ఉసిరికాయలను పాలల్లో ఉడికించి ఎండబెట్టి పొడి చేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యిలో కలిపి తినాలి.

ఒక టీ స్పూన్ అల్లం రసంలో సమంగా తేనె కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది. కఫం కరిగిపోతుంది.

25 గ్రాముల చెరకు రసంలో 25 గ్రాముల నెయ్యి కలిపి, నెయ్యి మిగిలే వరకు ఉడికించి ఆ నెయ్యిని తాగితే క్షయతో వచ్చిన కాసవ్యాధి తగ్గుతుంది.

తామర గింజల చూర్ణానికి తేనె కలిపి తీసుకుంటే పైత్య దోషం వల్ల వచ్చిన దగ్గు పోతుంది.

తమలపాకుల రసాన్ని వెచ్చబెట్టి చల్లారిన తర్వాత సమంగా తేనెకలిపి తాగితే గడ్డ కట్టిన కఫం కరిగి దగ్గు తగ్గిపోతుంది.

ఒక టేబుల్ స్పూన్ తెల్ల తులసి ఆకుల రసానికి సమపాళ్లలో తేనె కలిపి వాడితే కఫ ప్రకోపం వల్ల కలిగిన దగ్గు తగ్గుతుంది.

మిరియాల చూర్ణం, నెయ్యి, చక్కెర కలిపి ఒక టీ స్పూన్ చొప్పున తింటే కాస వ్యాధి తగ్గుతుంది.

రెండు చిటికెల లవంగాల చూర్ణం, తేనె, పటిక బెల్లం చూర్ణంలో కలిపి తింటే దగ్గు తగ్గిపోతుంది.

## మీర్ ఖాసిం అలీ ఖాన్ (–1777)

ఆంగ్లేయులను భరతభూమి నుంచి పూర్తిగా తరిమికొడితే గాని స్వదేశీయులను వారి దోపిడీ నుండి విముక్తి కల్పించలేమని భావించి, రాజ్య క్షేమం, ప్రజల సౌభాగ్యం ఆకాంక్షిస్తూ, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల మీద సమర శంఖారావం పూరించి, చివరి వరకు పోరుబాటలో సాగిన యోధులు మీర్ ఖాసిం అలీ ఖాన్. ఆంగ్లేయులతో చేతులు కలిపి ప్లాసీ యబుద్ధంలో నమ్మక ద్రోహానికి పాల్పడిన మీర్ జాఫర్‌కు కంపెనీ పాలకులు తిలోదకాలు ఇచ్చాక, బెంగాలు గద్దె మీద జాఫర్‌కు స్వయాన మేనల్లుడైన మీర్ ఖాసింను కూర్చోపెట్టాలని గవర్నర్ నిర్ణయం ప్రకారం 1760 సెప్టెంబరు 27న మీర్ ఖాసిం బెంగాల్ నవాబు అయ్యారు. ఆ సమయంలో ప్లాసీ యుద్ధ విజయంతో చెలరేగిపోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, గుమాస్తాలు, దస్తావేజుల రాతగాళ్ళ, వర్తకులు అపరిమిత అధికారాలతో, అంతులేని ధనకాంక్షతో రాబర్టు క్లయివ్ ఆరంభించిన ధనసంచయాన్ని కొనసాగిస్తూ ఇష్టా రాజ్యంగా ప్రవర్తించడం ఆరంభించారు. కంపెనీ అధికారుల, ఉద్యోగులు, వర్తకులు స్వదేశీయుల చిత్తానికి వ్యతిరేకంగా వ్యవహరించడం సర్వజనులకు ప్రాణాంతకమయ్యింది. ఆంగ్ల అధికారుల అభిమతాన్ని, పెత్తనాన్ని ఏమాత్రం నిరసించినా ప్రజలకు ముళ్ళ కొరడాలతో దెబ్బలు, జైలుశిక్షలు, చిత్రహింసలు అనునిత్యం అనివార్యం అయ్యాయి. ఆ అవాంఛనీయ వాతావరణంలో బెగాలు నవాబుగా అధికారాలను చెపట్టిన మీర్ ఖాసిం తొలుత నుండి స్వతంత్రంగా వ్యవహరించ సాగారు. ప్రజల హితవుకు భిన్నంగా ఆంగ్లేయులు, వారి వత్తసుదారులు సాగిస్తున్న దుర్మార్గాలను సహించలేక, కంపెనీ అధికారుల, ఉద్యోగుల నిర్వాకాన్ని ఎండగడ్తూ కంపెనీ ఉన్నతాధికారుల కౌన్సిల్‌కు 1762 మే లో మీర్ ఖాసిం అలీ ఖాన్ లేఖ వ్రాశారు. ఆ లేఖకు కంపెనీ పాలకుల నుండి అనుకూల స్పందన లేకపోగా ఆంగ్లేయుల దోపిడీ, వేధింపులు మరింత పెరగడంతో గత్యంతరం లేని పరిస్థితులలో కంపెనీ పాలకులతో మీర్ ఖాసిం ఘర్షణకు సిద్ధపడ్డారు. ఆ ప్రయత్నాలలో భాగంగా 1762లో తన రాజధానిని ముర్షిదాబాద్ నుండి మాంఘీర్ మార్చారు. 1763 జూన్ 10న తొలిసారిగా ఆయన ఆంగ్లేయులను ఎదుర్కొన్నారు. ఆ యుద్ధంలో ఆంగ్లేయులది పైచేయి కావడంతో మీర్ ఖాసిం తాత్కాలికంగా రణభూమి నుండి తప్పుకొని అయోధ్య చేరుకున్నారు. అయోధ్య నవాబు షుజావుద్దౌలహ్, ఢిల్లీ చక్రవర్తి షా ఆలం–2 ల బలగాలతో కలసి మరోమారు ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలతో 'బక్సర్' వద్ద మీర్ ఖాసిం తలబడ్డారు. ఆ నిర్ణయాత్మక యుద్ధంలో ఆంగ్లేయుల కుట్రలు, కుతంత్రం వలన స్వదేశీయుల స్వార్థం కారణంగా, షుజావుద్దౌలహ్, షా ఆలం సైన్యాలు రణభూమిలో పూర్తిగా దిగకుండా కేవలం ప్రేక్షక పాత్ర వహించడంతో 1764 అక్టోబరు 22న మీర్ ఖాసింకు పరాజయం తప్పలేదు. ఆంగ్లేయ శత్రువుకు ఏమాత్రం లొంగకుండా రణభూమి నుండి మీర్ ఖాసిం తప్పుకున్నారు. ఆ తరువాత మళ్ళీ ఆంగ్లేయులతో పోరాటం చేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తూ 1777లో ఢిల్లీ సమీపాన మీర్ ఖాసిం అలీ ఖాన్ కన్ను మూశారు.

చరితార్థులు –సయ్యద్ నసీర్ అహ్మద్

## ఇస్లాం స్వీకరించిన మైఖేల్ జాక్సన్ చెల్లెలు:

మైఖెల్ జాక్సన్ చెల్లెలు, ప్రముఖ గాయకురాలైన జానెట్ జాక్సన్ తన సోదరుడు జెర్మైనీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయనలానే ఇస్లాం ధర్మాన్ని సీకరించింది. 49 ఏళ్ళ జానెట్ ఇస్లాంను ఎంతో సిరియస్‌గా తీసుకుంటూ తన వృత్తిని సైతం ఒదిలేందుకు నిర్ణయించుకుంది. "ది సన్" కధనం ప్రకారం ఇస్లాం స్వీకరించిన తరువాత గూటికి చేరుకునట్లు అనిపిస్తోందని ఆవిడ తెలిపింది. ఇస్లాం మరియు ముస్లింల గురించి ఎంతో కాలం అధ్యాయనం చేసింది. చివరికి ఇస్లాం స్వీకరించి "అన్‌బ్రేకబుల్"గా పేరొందిన అమె షోకు "ఇంషాల్లాహ్" (అనగా దేవుని చిత్తప్రకారం) ఇక ముగింపు పలుకనున్నట్లు తెలిపింది. షార్ట్ డ్రెసెస్ మరియు సెక్సీ లిరిక్స్‌తో అలరించే ఆవిడ ఇస్లాం స్వీకరించిన తరువాత హిజాబ్, ఫుల్ స్లీవ్స్ ధరించడం షోషల్ మీడియాలో ఓ కొత్త సంచలనాన్ని సృష్టించింది. తాజాగా పత్రికలలో వచ్చిన ఆవిడ ఫొటోలను పాత ఫొటోలతో జోడించి అందరూ ట్వీట్ చేయడం ఆరంభించారు.

## అమెరికాలో హోలీశాల విద్యార్థి అరెస్టు, విడుదల:

హూస్టన్: తన సృజనాత్మకతను మెచ్చుకుని మాస్టారు తన చేతిలో బహుమతి పెడతారనుకున్న ఓ విద్యార్థికి చేతులకు సంకెళ్లు వేసిన సంఘటన ఇది. అమెరికాలోని ఇర్వింగ్ నగరంలోని మాక్‌ఆర్థర్ హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి.. స్కూలు ప్రాజెక్టులో భాగంగా సొంతంగా డిజిటల్ గడియారాన్ని తయారుచేసి పాఠశాలకు తీసుకెళ్లాడు. ముస్లిం విద్యార్థి తెచ్చిన వాచీని టైమ్ బాంబుగా భావించిన మరో మాస్టారు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. ఉగ్రదాడులంటేనే అమెరికా వణికిపోతున్న ఈ తరుణంలో.. స్కూల్లో ఉగ్రవాది ఉన్నాడని సమాచారం రావడంతో, రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థిని అరెస్టుచేసి బేడీలు వేసి తీసుకెళ్లారు. విద్యార్థిని మూడు రోజులపాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్కూలు యాజమాన్యం ప్రకటించింది. తర్వాత అసలు విషయం తెలుసుకున్న పోలీసులు విద్యార్థిని విడుదలచేశారు. విద్యార్థి అరెస్టు, సస్పెన్షన్ వార్తలతో సోషల్ మీడియాలో అహ్మద్ కు పెద్ద ఎత్తున మద్దతు లభించింది. స్వయంగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా విద్యార్థిని పొగుడుతూ ట్వీట్ చేశారు. అధ్యక్ష భవనం వైట్‌హౌస్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, హిల్లరీ క్లింటన్ సహా ఎంతోమంది ప్రముఖులు అహ్మద్ ను కొనియాడారు.

## ఒక్క సెకండ్‌లో దేవుణ్ణి? చూపిస్తానంటూ తూటాల వర్షం:

ఒరెగాన్, అక్టోబర్ 2: అమెరికా ఒరెగాన్ రోజ్‌బర్గ్‌లో ఉన్న కాలేజీలో క్రిస్టియన్లు ఎవరని అడిగి మరీ కాల్చి చంపిన క్రిస్ హార్పర్ చివరకు పోలీసుల తూటాలకు బలయ్యాడు. మొత్తం 9 మందిని హార్పర్ కాల్చి చంపాడు. ఏడుగురిని గాయపరిచాడు. ఓ చిన్న సైజు యుద్ధం చేయగలిగేందుకు వీలుగా భారీ సాయుధుడై కాలేజీ క్లాస్ రూంలోకి వచ్చిన హార్పర్ ఈ అవకాశం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నానంటూ ప్రొఫెసర్‌ను తొలుత కాల్చి చంపాడు. ఆ తర్వాత విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతూ విద్యార్థులను భయభ్రాంతులను చేశాడు. క్రిస్టియన్లా కాదా అని అడిగి మరీ కాల్చి చంపాడు. ఒక్క సెకండ్‌లో దేవుణ్ణి చూపిస్తానంటూ కాల్పులు

జరిపాడు. విషయం తెలుసుకుని ఎంటరైన పోలీసులు చివరకు హార్పర్‌ను కాల్చి చంపారు. లేకపోతే ఉన్మాది చేతిలో మరింత మంది అమాయక విద్యార్థులు ప్రాణాలు కోల్పోయేవారు. 26 ఏళ్ల హార్పర్ బ్రిటన్‌లో పుట్టి అమెరికాలో పెరిగాడు. కుమారుడి ఘాతుకంపై అతడి తండ్రి ఇయాన్ మెర్సెర్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. హార్పర్‌కు సంబంధించి పోలీసులు పూర్తి వివరాలు బయటపెట్టడం లేదు. అమెరికాలో తుపాకుల వినియోగంపై చట్టాలు సరిగా లేకపోవడంతో అమాయకులు పిట్టల్లా రాలిపోతున్నారు. సమర్థమైన చట్టం తెచ్చేందుకు మరెంత మంది ప్రాణాలు కోల్పోవాలో?

## ఆర్ఎస్ఎస్ చెప్పిందే బీజేపీకి వేదం: నితీష్

పాట్నా, సెప్టెంబర్ 23: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బీజేపీపై నిప్పులు చెరిగారు. రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ బద్ధ వ్యతిరేకి అని దాని అడుగు జాడల్లోనే బీజేపీ నడుస్తోందని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లలో సంస్కరణలు తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్లు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు గిట్టవని, అందుకే వాటిని మార్చేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తున్నారని నితీష్ ఆరోపించారు. రాజ్యాంగానికి పార్లమెంట్ ద్వారా సవరణలు చేస్తారని, అయితే ఆర్ఎస్ఎస్ దానికి భిన్నంగా ఓ కొత్త ఎక్స్ ట్రా రాజ్యాంగాన్ని తయారు చేయాలనుకుంటోందని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం చేతుల్లోనో, పార్లమెంట్ చేతుల్లోనో కాకుండా ప్రత్యేక కమిటీకి అప్పగించాలని చెబుతోందని, అది అత్యంత ప్రమాదకరమని నితీష్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ తన అభిప్రాయాన్ని చెప్పాలని ఆయన సూటిగాప్రశ్నించారు. మరోవైపు 242 మంది ఉమ్మడి అభ్యర్థుల జాబితాను నితీష్ కుమార్ విడుదల చేశారు. ఇందులో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉండడం విశేషం. మిత్రపక్షాలు ఏకంగా ఉంటే ఎన్డీఏని తరిమి కొట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన శివసేన:

బీజేపీ ఎన్నికల రాజకీయం చేస్తోందని విమర్శలు

ముంబయి: రిజర్వేషన్లపై ఆరెస్సెస్ అధిపతి మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని శివసేన పేర్కొంది. బిహార్ ఎన్నికల్లో దెబ్బతింటామనే ఉద్దేశంతోనే ఆయన వ్యాఖ్యలను అంగీకరించడం లేదంటూ బీజేపీ ప్రకటన చేసిందని విమర్శించింది. పీడిత వర్గాల సంరక్షకులమనే పేరుకోసం బీజేపీ సహా పార్టీలన్నీ భగవత్ వ్యాఖ్యలను ఖండించడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించాయని బుధవారం వెలువడిన పార్టీ పత్రిక సామ్నా సంపాదకీయంలో పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో దళిత్, మహాదళిత్ రాజకీయాలు చేస్తున్న బీజేపీ బలవంతంగా ఆరెస్సెస్ చీఫ్ ప్రకటనకు దూరం జరిగింది. దీంతో ఆరెస్సెస్ వట్ల బీజేపీ వైఖరిపై వలు సందేహాలు కలుగుతున్నాయి' అని పేర్కొంది.

## పోస్టల్ స్టాంపులపై త్వరలో 'కలాం'

పాట్నా: దేశంలోని 25మంది మహనీయులను కేంద్ర ప్రభుత్వం గౌరవించనుంది. వారిపేరిట స్మారక పోస్టల్ స్టాంపులను విడుదల చేయనుంది. వారిలో ఇటీవల పరమపదించిన భారత రత్న, ఇండియన్ మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం కూడా ఉండనున్నారు. ఈ విషయాన్ని యూనియన్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఈ రోజు బీహార్‌లో ప్రకటించారు. దేశానికి వారు అందించిన అత్యున్నత సేవలకు గుర్తింపుగా

వారి పేరిట స్టాంపులు ముద్రించనున్నట్లు తెలిపారు.

సోమవారం ఆయన అశోకుడి పేరిట ఉన్న స్టాంపును విడుదల చేశారు. ఆయన ప్రకటించిన 25మందిలో మహాత్మాగాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్, మౌలానా ఆజాద్, రాజేంద్ర ప్రసాద్, సచ్చిదానంద సిన్హా, జై ప్రకాశ్ నారాయణ్, కార్పురి ఠాకూర్, కైలాస్ పతి మిశ్రా, మౌంటెయిన్ మ్యాన్ దశరథ్ మాంఝి, రవీంద్రనాథ్ ఠాగూర్, బాలగంగాధర్ తిలక్, శివాజీ, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, మదర్ థెరిసా, రామ్ మనోహర్ లోహియా, భిస్మిల్లా ఖాన్, రవిశంకర్, ఎంఎస్ సుబ్బలక్ష్మీ, సీపీఐ నేత భూపేశ్ గుప్తాతోపాటు ఏపీజే అబ్దుల్ కలాం కూడా ఉన్నారు.

## సందేహాలు-సమాధానాలు

*1. ఖత్నా చేసిన 21వ రోజు పిల్లలకు గుసుల్ చేయించడం సున్నత్ కార్యమా లేదా ముస్తహబ్ కార్యమా?*

జ : 21వ రోజున గుసుల్ చేయించడం అటు సున్నత్ కార్యము కాదు అలాగే ఇటు ముస్తహబ్ కార్యముకూడా కాదు. ఇస్లాంలో ఇటువంటి ఆచారమంటూ ఏమీ లేదు.

2. నిలబడి నీళ్ళు త్రాగవచ్చా?

జ: కూర్చొని నీళ్ళు త్రాగడం సంప్రదాయం (సున్నత్). కాని అవసరమైనప్పుడు నిలబడి త్రాగడంలో తప్పులేదు. అనవసరంగా నిలబడి త్రాగడం మక్రూహ్ (అఇష్టకరమైన కార్యం).

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు నిలబడి నీళ్ళు త్రాగొద్దని అదేశించినట్లు సహీ ముస్లింలోని హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ద్వారా తెలుస్తుంది. అలాగే బుఖారీ మరియు ముస్లిం లోని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ద్వారా ప్రవక్త మహనీయులు జం జం నీటిని నిలబడి త్రాగినట్లు తెలుస్తోంది. అలాగే హజ్రత్ అలీ రజియల్లాహు గారు బాబుర్ రహ్బహ్ వద్ద నిలబడి నీళ్ళు త్రాగి "చాలా మంది నిలబడి నీళ్ళ త్రాగడాన్ని తప్పుగా భావిస్తున్నారు. నేను ఎలా నిలబడి త్రాగానో అలాగే ప్రవక్త మహనీయులను నిలబడి నీళ్ళు త్రాగుతుండగా నేను చూశాను" అని తెలిపినట్లు బుఖారీ ఉంది.

ఈ హదీసుల ఆధారంగా ఇమామ్ నవవీ, ఇమామ్ ఇబ్నె ఖయ్యిమ్ తదితర ధార్మిక విద్వాంసులు నిర్ధారించిందేమిటంటే: కూర్చొని నీళ్ళ త్రాగడం సంప్రదాయం మరియు ఉత్తమం, అందుకే ప్రవక్త మహనీయులు నిలబడి త్రాగొద్దని ఆదేశించారు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ కూర్చోనే త్రాగాలి, నిలబడి త్రాగడం పాపం అని ప్రజలు అపోహపడకూడదని ప్రవక్త మహనీయులు కొన్ని సందర్భాలలో ఉదాహరణకి ఎప్పుడూ జనంతో కిటకిటలాడుతుండే జం జం బావి వద్ద, దారిలో నిలబడి త్రాగి అవసరానికి నిలబడి త్రాగడంలో తప్పులేదని స్వయంగా అమలు చేసి చూపించారు. ఇక అనవసరంగా నిలబడి త్రాగడం మక్రూహే తంజీహీ అనగా అది కాస్త అఇష్టకరమైన కార్యం.

సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా

పాఠకులు తమ సలహాలు, సూచనలు, సందేహాలు మాకు పంపవలసిన చిరునామా:
Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.

Printed, published and owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad colony, Hyderabad-59.
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad-59.
Printed at printline printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad-29.
Editor; Mohammed Omar Farooq.